# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine from
The Telugu Fine Arts Society

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక

http://www.tfas.net http://www.TeluguJyothi.com July - August 2013



# DENTISTRY FOR THE ENTIRE FAMILY

Member of ADA, NJDA & AEGD

## DENTAL ILLUMINATIONS

### Madhavi V. Kadiyala DDS & Associates

## General and Cosmetic Dentistry

- Digital Radiography X-Ray with Less Radiation
- Oral Hygiene, Sealants. Fluoride
- Bonding, Porcelain Veneers & Lumineers
- Teeth Whitening
- Periodontal Treatment
- One Visit Root Canals
- Metal Filling Replaced with White Restorations
- Surgical & Non Surgical Extractions
- Porcelain Crowns, Bridges & Complete Dentures

**Walk-ins & New Patients Welcome    Most Insurance Plans Accepted**

**Please Call For Appointments at Two Convenient Locations**

660 Princeton Meadows
Shopping Center,
Plainsboro Road
**Plainsboro, NJ 08536**
**609-275-9688**

Hopewell Crossing
800 K Denow Road
(Next to Stop & Shop)
**Pennington, NJ 08534**
**609-303-0571**

# PLAINSBORO PRINCETON MEDICAL ASSOC.

**Dr. Aruna Chakrala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Sureka Reddy, MD**
BOARD CERTIFIED FAMILY MEDICINE

**Dr. Sangeeta Buddala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Pramila Veera Swamy, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

***OPEN 7 DAYS A WEEK!***

Blood Draws • 2D Echo Cardiograms • EKG • All Immunization Including Travel Vaccines • Minor Skin Procedures Including Wart Removals, ***LASER SERVICES,*** Dietician, Diabetic Management, Joint Injections, Pap Smears

666 Plainsboro Road, Suite 1020 • Plainsboro, NJ 08536

***CALL TODAY 609-799-5000***

**OFFICE HOURS: MON-FRI 8AM-8PM, SAT & SUN 8AM-2PM**
**LANGUAGES: ENGLISH, TELUGU, HINDI, MARATHI, SPANISH**
**AGE GROUPS : 8 YEARS & ABOVE**

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**
(A tax exempt and not for profit corporation)

*54 Erie Ave, Rockaway, NJ 07866*

# తెలుగు జ్యోతి

సంపుటి: 30 సంచిక: 4

జూలై – ఆగస్ట్ 2013



**Board of Trustees**
**April 2012 – March 2014**

**President**
***Manju Bhargava***
*54 Erie Ave*
*Rockaway, NJ 07866*
*(973) 983-0596*
*president@tfas.net*

**Vice-President**
***Vasant Naidu Tanna***
*287 Pinelli Drive*
*Piscataway, NJ 08854*
*(732) 319-8155*
*vicepresident@tfas.net*

**Secretary**
***Srinivasarao Gandi***
*208 Margaret Ct.*
*South Plainfield, NJ 07080*
*(732) 221-8017*
*secretary@tfas.net*

**Treasurer**
***Suresh Makam***
*13 Alexis Lane*
*Edison, NJ 08820*
*(732) 494-1370*
*treasurer@tfas.net*

**Annual Events**
***Bindu Madiraju***
*(732) 609-1836*
*events@tfas.net*

**Youth Services**
***Kanaka Tatikola***
*(908) 720-5050*
*youth@tfas.net*

**Membership Services**
***Ananta Sudhaker Uppala***
*(908) 251-5330*
*membership@tfas.net*

**IT Services**
***Satya Nemana***
*(732) 762-7104*
*info@tfas.net*

**Community Affairs**
***Ramesh Chandra***
*(732) 900-2109*
*community@tfas.net*

**Advisors**
***Dr. Murty Bhavaraju***
***Mr. Damodar Gedala***
***Dr. Suneetha Kanumuri***

**Founder Editor:**
**Late Kidambi Raghunath**



**Editor: Murty P. Bhavaraju**, *Phone (908) 252-9434*

*Mail articles to: 231 Marcia Way, Bridgewater, NJ 08807 or murty.bhavaraju@gmail.com*

**Associate Editors: Anantha Sudhaker Uppala; Diwakar Peri** - *Production Support;* **Radha Kasinadhuni** - *Essays & Community News;* **Syamaladevi Dasika** - *Stories;* **Dr. Vaidehi Sasidhar** – *Poems.*

**Kanaka Tatikola** *and* **Vasant Naidu Tanna** *representing TFAS Board of Trustees.*


## మా మాట

అందరూ వేసవిని పూర్తిగా ఆనందిస్తున్నారని ఆశిస్తున్నాం. పిల్లలతో ఇండియా వెళ్లినవారు తిరిగి రావడానికి ఇంకా కొంత కాలం పడుతుంది కాబట్టి తెలుగు జ్యోతి ఇంటర్నెట్ లో చూడవచ్చు. ప్రతీ నెలా పత్రిక రెడీ కాగానే తెలుగు జ్యోతి వెబ్ సైట్లో వుంచుతున్నాం. అచ్చు పత్రిక రావడానికి ఓ పది రోజుల ముందుగా నే ఇది వెబ్ సైట్ లో లభిస్తుంది. ఐ పాడ్ లాంటి సాధనాల్లో చదువుకోడాని చాల బాగుందని కొంతమంది పాఠకులు తెలియజేశారు. ఇది చాల ఆనందించవలసిన విషయం. గత నెల సాహితీ సమావేశంలో లబ్ధప్రతిష్టులయిన డా.వడ్డేపల్లి కృష్ణ గారు “తెలుగుపాట” గురించి చక్కటి ప్రసంగం చేసారు. ఆ సందర్భంగా ఆయన తెలుగు అకాడెమి సూచనపై తెలుగు పాట పై రచించిన మోనోగ్రాఫ్ ధారావాహికంగా తెలుగు జ్యోతి లో ప్రచురించడానికి అనుమతి ఇచ్చారు. వారికీ తెలుగు జ్యోతి తరఫున మా హార్దిక ధన్యవాదాలు. ఇది ఈ సంచిక నుంచి ప్రారంభమైనది.చదివి ఆనందించండి. “నేను తెలుగు వల్లభుడనని” సగర్వంగా చాటుకున్న శ్రీ కృష్ణ దేవరాయ కృత “ఆముక్త మల్యద” కావ్యం నుంచి వేసవి వర్ణనల్ని “విష్ణుచిత్తీయంలో వేసవి” రచనలో శ్రీమతి కాశీనాధుని రాధ గారు కడు రమ్యంగా, అర్ధవంతంగా విశదపరచారు. ఇవి చదివితే దక్షిణ అమెరికాలో వేసవి శరత్తు లో వెన్నెల్లా అనిపించక మానదు. తెలుగు కళా సమితి అభిమాని, నాట్స్ వగయిరా సంస్థల్లో చురుకుగా పాల్గొనే డా. గంటి సూర్య ప్రకాష్ గారు చదువుకునే రోజుల్లో గుంటూరులో చేసిన అల్లరి ఆయన ప్రాణ స్నేహితుడు డా. వై. వి. రమణ గారి రచనలో చదవండి. గత నెలలో తెలుగు బిడ్డ శ్రీ రావూరి భరద్వాజ గారికి “జ్ఞానపీఠ్” అవార్డు వచ్చిన విషయం తెలుగు జ్యోతి పాఠకులకు విదితమే. రావూరు వారి రచన శిల్పం పై చక్కని విశ్లేషణ చేసిన రచన డా. కల్యాణ కుమార్ గారి “రావూరి రచనా శిల్పం “ ఇంగ్లీషు పేరు తెలుగులో కి మార్చి చేసిన హాస్య రచన తెలుగు జ్యోతికి ఆత్మీయులు డా . శ్రీనివాస రావు గారి రచన “తలుపుల రసీదు”. ఈ రచన చదివి ఈ రసీదు ఎవరో కనుక్కోండి. మనని టైం మెషీన్ లో ఎక్కించి మన చిన్నతనం లోకి తీసుకు పోయే రచన చి. డొక్కా శ్రీనివాస ఫణి కుమార్ “లిటిల్ సైంటిస్టు” ఇంకా తెలుగు సంఘాల తికమకలపై శ్రీమతి దశిక శ్యామల గారి వ్యంగ రచన, టీ.వీ. అడ్వర్టైజ్ మెంట్స్ పై శ్రీమతి జొన్నలగడ్డ శ్యామల గారి సెటైర్ ఈ నెల మిమ్మల్ని రంజింప చెయ్యడానికి మీ ముందుకి వస్తున్నాయి. ఇవన్నీ చదివి మీ అభిప్రాయాల్ని మాకు తెలియ చెయ్యండి. అల్లాగే వీలయితే మీ రచనల్ని మాకు పంపించండి. పంపిస్తారని ఆశిస్తూ ...

భవదీయుడు దివాకర్ పేరి

విషయసూచిక


| | |
|---|---|
| మామాట | 3 |
| TFAS President's Message | 5 |
| జీవన రాగ వియోగం జయలక్ష్మి గన్నవరపు (పేరి) | 5 |
| తెలుగు పాట డా. వడ్డేపల్లి కృష్ణ | 7 |
| విష్ణుచిత్తీయంలో వేసవి శ్రీమతి కాశీనాధుని రాధ | 13 |
| ద గ్రేట్ బ్రాడీపేట మ్యూజిక్ బ్యాండ్ డా. వై. వి. రమణ | 21 |
| తెలుగు సంఘాల తికమక శ్యామలాదేవి దశిక | 24 |
| తలుపుల రసీదు కలశపూడి శ్రీనివాసరావు | 27 |
| రావూరి రచనా శిల్పం డా. తన్నీరు కళ్యాణ్ కుమార్ | 30 |
| అది అంతే ! ఇది ఇంతే ! జొన్నలగడ్డ శ్యామల | 35 |
| లిటిల్సైంటిస్టు శ్రీనివాస ఫణి కుమార్ డొక్కా | 37 |


కవర్ పేజీ: **నమో వెంకటేశాయ** (బాపు గారి సౌజన్యంతో)


*The articles published and the views expressed are those of the authors and not necessarily reflect the opinions of the editors or TFAS.*



Stephen R. Shapiro, MD



Lawrence S. Kluger, MD



Jeffrey S. Unger, MD



Surya P. Irakam MD
FACP, FACG



Robert S. Wiesen, MD

# Gastromed Healthcare, P.A.

Excellence in Gastroenterology

## PREVENTION & TREATMENT OF DIGESTIVE DISEASES:

- Abdominal Pain Evaluation
- Acid Reflux & Ulcer Treatment
- Liver Disease Treatment & Evaluating
- Colon Cancer Screening
- Gastrointestinal Bleeding Management
- Hemorrhoid & Fissure Treatment
- Irritable Bowel Syndrome
- Ulcerative Colitis & Crohn's Disease
- Gallstones & Gall Bladder Disease
- Pancreatic Diseases

**www.gastromedhealthcare.com**

**Gastromed@aol.com**

286 East Main Street, Somerville, NJ
(908) 231-1999

515 Church Street, Bound Brook, NJ
(732) 356-0420

203 Towne Center Dr., Hillsborough, NJ
(908) 359-1639

1140 Stelton Rd., Suite 101, Piscataway, NJ
(732) 339-8810



Dear Friends and Members,
We are almost half way through summer. So far we have successfully conducted Sankranthi, Trimurthy day, and Ugadi programs with huge turnout. As part of summer activities, we here in TFAS have few programs coming up.

Every year, Sri Ramachary Garu from Little musicians Academy visits NJ, trains our children in Light and Cinema Music during a summer camp. As a grand finale TFAS with LMA USA we conducted a Grand Musical concert by Sri Ramachary Garu on August 3, 2013 at Marlboro high school. Our own American born children presented the songs learnt at camp on this stage followed by a musical concert by Sri Ramachari Garu himself. Thank you for attending with family and friends and encouraging our kids.We look forward to seeing you all coming out in full support to celebrate our Summer picnic on Aug 18, 2012 at Johnson Park, Piscataway, NJ. Please attend and enjoy the games, the raffles, vindu bhojanam and the camaraderie. Of course there will be cricket, kabbadi and volley ball. Enjoy grilled corn and cool off with water melon. The registration for picnic is available on our website www.tfasnj.org. Please check our web site flyers for these programs. We are starting our preparation for our next mega event, Deepavali Samabaralu where as in previous years cultural competitions will be held. Please check our www.tfas.tnet for more details.

Before I bid adieu, I would like to convey my gratitude to all the volunteers, donors and supporters for the unconditional help that they are rendering to our team. Happy August 15th to all of you…


Sincerely,
**Manju Bhargava, TFAS President**

## జీవన రాగ వియోగం

జయలక్ష్మి గన్నవరపు (పేరి)

ఎప్పుడైతే నా ఆలోచనలకు
ఆనకట్ట వేయబడుతుందో
ఎప్పుడైతే నా గుండెగుబులు
లబ్ డబ్ గా కొట్టుకోనంటుందో
ఎప్పుడైతే నానీడ నా శరీరంలో
లీనమవుతుందో ప్రేమగా
ఎప్పుడైతే చెట్లు కదిలి
బాధతో కములుతాయో
ఎప్పుడైతే మంచుబిందువుల్ని
ఆకుల కన్నులు రాల్చుతాయో
ఎప్పుడైతే కోకిల నా బాధకు
విధిగా ఏడుస్తుందో
ఎప్పుడైతే ఆత్మ
ఆ అంతరాత్మను చేరుకుంటుందో
అప్పుడు
వస్తుంది అతిగాఢ మైన దివ్యమైన నిద్ర
ఒంటరితనాన్ని దూరంచేసే స్వాస్థత
ఎవ్వరూ లేపలేనంత తిరిగిరానంతటి
నిగూఢతగా నిశ్శబ్దం
ఆవరించుకొన్నప్పుడు
నిశ్శబ్దంగా అందరి మనస్సులను
హత్తుకొంటూ
ఆలోచనలకు ఆలంబనమవుతూ
జరిగిన మంచీ చెడుల బేరీజు వేసుకుంటూ
వెడలినవారికి
ఇదియే జీవన రాగ వియోగంగా
ఆలపించేరు అందరూ ఏ కొందరి కోసమో




Make every moment precious.
SONA
JEWELERS
GIA
TACORI
16, Marconi Avenue, Iselin, New Jersey - 08830. Tel : 732 - 2832607, 2832501. Fax : 732 -2837383. E-mail : info@sonajewelers.com Website : www. sonajewelers.com

# తెలుగు పాట

**డా. వడ్డేపల్లి కృష్ణ**

*"తెలుగు పాట" మున్నుడి.*

*ఇటీవల తిరుపతిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగు ప్రపంచ మహాసభల్ని దిగ్విజయంగా నిర్వహించిన విషయం మీ అందరికి తెలిసిందే! ఆ సందర్భాన్ని పురస్కరించుకుని "తెలుగు అకాడమీ" డైరెక్టరు డా. కె. యాదగిరిగారు, నేను "తెలుగులో లలిత గీతాలు" అన్న అంశం మీద పి.హెచ్.డి. పట్టాను పొంది నందున 'తెలుగు పాట' 'మోనోగ్రాఫ్' (లఘు గ్రంథం) రచించి అందజేయవలసిందిగా నన్ను కోరడం జరిగింది. వారి సూచనమేరకు నా సిద్ధాంత వ్యాసాన్ని కుదించి 'తెలుగు పాట' ను 1. పల్లె పాట 2. రేడియో పాట 3. సినిమా పాటగా విభజించి,విశ్లేషించి అందించాను. దాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.పాట స్వరూప,స్వభావాల్ని తెలియ పరచే నా యీ లఘువ్యాసం – వివిధగతుల విన్యాసం తెలుగు రసజ్ఞులకు తెలియ జేయడమే ప్రస్తుత ప్రచురణ ముఖ్యోద్దేశం. - డా. వడ్డేపల్లి కృష్ణ*

**తెలుగు పాట ప్రస్తావన:**

తెలుగు లిఖిత సాహిత్యంలో వచనం కంటే ముందు పద్యం ఆవిర్భవించి నట్లే, తెలుగువాఙ్మయంలో పాటనే ప్రప్రథమం గా ప్రభవిం చిందని చెప్పాలి. ఎందుకంటే పుట్టిన ప్రతిశిశువు కూడా పలుకకపోయినా, ఏడుపుతోనే ముందు తన మనుగడను ఆరంభిస్తుంది. ఆ ఏడుపు కూడా ఒక లయలో "కేర్ –కేర్ " మంటూ మొదలుపెడుతుంది. "లయ" అనేది పాట ప్రథమ లక్షణం. ఇది సహజసిద్ధమైంది. మనుషులేగాకుండా మేకలు " మే-మే " అన్నా, ఆవులు "అంబా...అంబా" అని అరచినా అవి లయబద్ధంగా నే వినబడతాయి. ఆ లయ నుంచి వర్ధిల్లిందే తాళం. లయ, తాళం అనేవి పాటకి ప్రధాన లక్షణాలు

అక్షర గణాల ఛందస్సు పద్యలక్షణమైతే మాత్రాగణ నాలతో లెక్కింపుతో కూడిన మాత్రాఛందస్సు పాట లక్షణం. ఒక కనురెప్ప పాటులో ఉచ్చరించగలిగే "లఘువులు " ఒక మాత్రగా లెక్కింపబడితే, దీర్ఘాక్షరాలు - ద్విత్వ, సంయుక్తాక్షరాలకు ముం దుండే అక్షరాలు రెండు మాత్రల గురువులుగా భావించ బడుతాయి. మరికొంతకాలం సాగదీసి పలికితే రెండు మాత్రల "గురువులు" మూడు మాత్ర ల "ప్లుతము " లుగా లెక్కించ బడ తాయి. ఆది కాలంలోని వేదాలు గ్రంథస్థం కాకుండా మౌఖికంగానే వ్యాపించాయి . విని నేర్చుకున్నవే కాబట్టి అవి "శ్రుతులు" గా పేరుగాంచాయి. వినికిడి ద్వారా గుర్తుంచుకోవడం శుద్ధ వచనాలకు సాధ్యం కాని పని. కాబట్టి ఆ వేదాలు కూడా గానయోగ్యమైన గేయ రీతిలోనే, పాటగానే ఒక లయలో గుర్తుకు వస్తూ, తర తరాలుగా కంఠస్థమై నిలిచిపోయాయి. సామవేదం గానయోగ్య మన్న విషయం అందరికీ తెలిసిందే. అలా ఏవిధంగా చూసినా పాటనే ముందు పుట్టిందనడానికి అనేక ఆధారాలున్నాయి. ఏ ఛందస్సు తెలియకుండానే పద్య రీతులు పట్టుబడకుండానే పల్లీ యులు ఆనందంలోనూ, పల్లె పనుల్లోనూ, తమ శ్రమను మరి చిపోవడానికి, ఉత్సాహంగా పరిశ్రమించడానికి ఆశువుగా ఎలు గెత్తి పాడుకున్నవే పల్లె పదాలుగా, జానపదాలుగా మనకు లభించాయి.

అంటే జానపదాలు ఏక కర్తృత్వంతో కాకుండా సామూ హిక కర్తృత్వంగా, ఉమ్మడి వ్యవసాయంగా ఉద్భవించినవే. ఇటు వంటి జానపదాలే రేడియో లలితగీతాలకు, సినీ గీతాలకు భూమిక గా నిలిచాయి. కాబట్టి తెలుగుపాట " అంటే ముందుగా పల్లెపాట (జానపద గీతం) తరవాత "రేడియో" పాట (లలితసంగీతం) ఆ తరవాత సినిమా పాట (సినీగీతం) గుర్తువస్తుంది. పల్లె పాటలనే జానపదగేయాలు మొదట్లో అనేక శ్రామిక – శృంగార-వీర-కరుణ రస గేయాలుగా వర్ధిల్లాయి. తల్లులు తమ పిల్లల్ని నిద్రపుచ్చ డానికి ఆశువుగా "ల్లొల్ల – ల్లొల్ల-ఆయీ" అంటూ కూనిరాగం తో పాడిన జోల పాటలు ఎన్నో లీలగా ఆవిర్భవించినవే! ఉదాహరణకు

"జోఅచ్యుతానంద! జోజో ముకుందా!
లాలి పరమానంద! రామగోవిందా!!

అనే జోలపాటనూ చూపించవచ్చు. ఈ జోలపాట లాగే

జోజో కమల దలేక్షణ!
జోజో మృగరాజ మధ్య, జోజో కృష్ణా!
జోజో పల్లవ కరపద!
జోజో పూర్ణేందువదన జోజో యనుచున్!

గోపెమ్మ బాలకృష్ణు నికి జోల పాడినట్లుగా పోతన్న భాగవతంలో కందపద్యాన్ని కమనీయంగా అల్లినట్లు తోస్తుంది. అలాగే మరో జానపదం




# LAW OFFICES OF JANETHA R. KANCHARLA


## SERVICES AVAILABLE

- Business Immigration
- Family Based Immigration
- Consular Processing
- Immigrant Visas
- Non-Immigrant Visas
- Naturalization

## IMMIGRATION SOLUTIONS THAT WORK FOR YOU.

The Law Offices of Janetha R. Kancharla is located in Herndon Virginia / Washington DC. Firm handles a variety of immigration matters, including employment and family based cases, as well as the areas of adjustment of status and naturalization.

The mission of the Law Offices of Janetha R. Kancharla is to continue to provide our clients with the highest level of personal and professional service for their Immigration needs. Please contact us to discuss any specific situation to see how we may be able to assist in reaching a resolution.



13800 COPPERMINE RD, SUITE # 177, HERNDON, VA 20171
PHONE: (703) 880-6409

EMAIL: JANETHA@JANETHALAW.COM

**WWW.JANETHALAW.COM**

గుమ్మడేడే గోపి దేవి

గుమ్మడేడే కన్నతల్లీ?

గుమ్మడీ పొడచూప గాదవే

మాయమ్మ గోపెమ్మా! "

అనేది గురజాడ"ముత్యాల సరాల" కు మాతృకయైనది. మొదటి మూడు పాదాలు 3+4 చొప్పున మిశ్రగతిలో 14 మాత్రలు కలిగి, 4వ పాదం 9 నుంచి 12 మాత్రలతో విరిగి పోవడం 'ముత్యాల సరం' లక్షణం. అలాగే ఎన్నో బాల జానపదగేయాలకు ఉదాహరణగా

1. గుడు గుడు గుంచం గుండేరాగం
   పాముల పట్నం పగడారాగం
2. చెమ్మ చెక్క చేరడేసి మొగ్గ (బుక్క)
   అట్లు పోయంగ ఆరగించంగ
   ముత్యాల చెమ్మచెక్క ముగ్గులెయ్యంగ
   రత్నాల చెమ్మచెక్క రంగులేయ్యంగ
3. వానా వానా వల్లప్పా!
   చేతులు చాపు చెల్లప్పా!
4. బావా బావా పన్నీరు
   బావను పట్టుకు తన్నేరు

అనే వాటిని చూపవచ్చు! అర్ధం – అందమైన శబ్దం అనుప్రాసగా అతితేలిక పదాల్లోనే పై పాటల్లో దొల్లడం మనం చూడవచ్చు. తల్లులు పిల్లలను ఆడిస్తూ –

తారంగం తారంగం

తాండవ కృష్ణా! తారంగం

వేణునాథా ! తారంగం

వేంకటరమణా! తారంగం

వెన్నదొంగా! తారంగం

చిన్ని కృష్ణా! తారంగం

అంటూ పాటలు పాడేవారు. అలాగే మారాం చేసే పిల్లలను బుజ్జగిస్తూ చంకనేసుకొని చందమామను చూపిస్తూ, తేపకో ముద్ద తినిపిస్తూ

చందమామ రావె – జాబిల్లి రావె!

కొండెక్కి రావె – గోగుపూలు తేవె!

బండెక్కి రావె – బంతి పూలు తేవె!

పల్లకీలొ రావె – పాలు పెరుగు తేవె!

అంటూ పాడుకున్న పల్లె పాట లెన్నో ఉన్నాయి. అలాగే అత్తా కోడళ్ళ తగాదాలుగా

1. కోడలా, కోడలా!
   కొడుకు పెళ్ళామా!
   పచ్చి పాల మీద మీగడేడమ్మా?
   వేడి పాల మీద వెన్న ఏదమ్మా?

2. అత్తలేని కోడలుత్తమురాలు
   కోడలు లేని అత్త గుణవంతురాలు
   అనే పల్లెపాటలను పరిశీలించవచ్చు. అలాగే శృంగార గేయాలని
1. నీకూ నీవారు లేరు, నాకూ నావారు లేదు!
   ఏటి ఒడ్డున ఇల్లు కడదాం పదరా! చల్ మోహనరంగా!
   మాదు మల్లెతోటలోనా మంచి నీళ్ళబావి కాడ
   ఉంగరాలు మరిచి వస్తని కదరా! చల్ మోహన రంగా!
   అనెడు "చల్ మోహన రంగా" జానపదాలను – పొడుపు పాటగా
2. ఆడ: ఒకరికి చేతులిచ్చాన్
   ఒకరికి కాళ్ళ నిచ్చాన్
   ఒకరికి చేతి బట్టి
   కూకున్నా నోయ్! బావా
   కూకున్నా నోయ్!

   మగ: ఎవరికి చేతులిచ్చావ్
   ఎవరికి కాళ్ళ నిచ్చావ్
   ఎవరిని చేత బట్టి
   కుర్చున్నావే పిల్లా, మామాన్నావే ?

   ఆడ: గాజులకి చేతులిచ్చాన్
   కడియాలకి కాళ్ళనిచ్చాన్
   డబ్బుల్ని చేత బట్టి
   కూకున్నా నోయ్! బావా
   కూకున్నా నోయ్!

అంటూ సరసంగా సాగే పల్లె పాటల్ని గమనించ వచ్చు! అంతేగాక పారమార్ధిక దృక్పథంగా గౌరీ – లక్ష్మీ సంవాదాన్ని –

లక్ష్మి: గౌరిదేవి నీ శంభుదేవునకు

**Roopa Nampally**

**Weichert Sales Associate**



Your Local Neighborhood Specialist
Weichert Realtors
431 Route 18 East Brunswick, NJ 08816
732-547-7800 (Office)
732-397-9185 (Cell)
Website: www.roopanampally.net
E-Mail: nroopa@comcast.net
Fluent in Telugu and Hindi

# *Internal Medicine Group*

**Board Certified**

Dr. Arvind Doshi M.D.
Dr. Priti Mehta M.D.
Dr. Sujatha Muppala M.D.

Health is the only everlasting wealth. An ounce of Prevention is worth a pound of cure

- High Blood Pressure, Diabetes and High cholesterol are "Silent Killers" and tight control will prevent heart attacks and stroke
- Hospital affiliations with St. Peter Hospital, JFK Medical Center and Princeton Hospital
- Learn the Secrets of Nutrition to achieve desired Weight Loss
- Learn about all the Cardiovascular risk factors responsible for clogging the arteries

**Office Hours:**

Monday – Friday : 9.00 AM to 5.00 PM
Saturday : 9.00 AM to 2.00 PM

5 Stanworth Road
Kendall Park, NJ 08824
Phone: (732) 297-2343

906 Oak Tree Road, Suite K
South Plainfield, NJ 07080
Phone: (908) 822-2277

గళమున నలుపేలమ్మ?

గౌరి: నారీమణి! నీ విష్ణుదేవుడు

నలుపు గాదటే కొమ్మా?

లక్ష్మి: బిగువులేని నీ కాంతుడు జగములో

భిక్షమెత్తు టేమమ్మా ?

గౌరి: స్థలములేకను బలి చక్రవర్తిని

హరి అడుగలేదటే కొమ్మా?....

అనే ప్రశ్నోత్తరాలు తీటుగా – ఘాటుగా సాగిన వైనం గా పరిశీలించవచ్చు. అలాగే పౌరాణికంగా – తెలంగాణా సంప్రదాయంగా నిలిచిన బతుకమ్మ పాటల్ని శ్రద్ధగా పరిశీలిస్తే;

రామ రామ ఉయ్యాలో రామనే శ్రీరామ ఉయ్యాలో

...

పెద్దలా కచ్చింది ఉయ్యాలో – పెత్తరామాస ఉయ్యాలో

బాలలా కచ్చింది ఉయ్యాలో – బతుకమ్మ పండుగ ఉయ్యాలో

మైసాశూరుడను ఉయ్యాలో– రాక్షసుడుండే ఉయ్యాలో పుట్టింది

ఆదిశక్తి ఉయ్యాలో– పువ్వులా మీదను ఉయ్యాలో దేవతల

కందరికి ఉయ్యాలో–అభయమ్ము యిచ్చింది ఉయ్యాలో

ఆమవాసనాడుఉయ్యాలో – యుద్ధంబు మొదలాయె ఉయ్యాలో

దేవతల భార్యలు ఉయ్యాలో – గౌరమ్మను జేసి ఉయ్యాలో సుట్టురా

పువ్వులు ఉయ్యాలో – పెట్టిరీ దేవతలు ఉయ్యాలో బతుకమ్మ

ఆటలు ఉయ్యాలో – ఆడుతూ కొలిచిరి ఉయ్యాలో....


అంటూ మన జానపదులు ప్రతి విషయాన్నీ పాటలుగా ఎలా మలచుకున్నారో అర్థం అవుతుంది. 'బతుకమ్మ' లోని ఆంతర్యం అవగతమవుతుంది. నవరాత్రులలో పూలతో బతుకమ్మను చేసి గౌరమ్మగా తలచి ఎందుకు కోలుస్తారో విశదమవుతుంది.


ఇలా జానపదాలుగా – తెలుగు సంస్కృతి పథాలుగా మన పాట నిలిచిపోయింది. ఇలా ఎన్నెన్నో జానపదాలుగా – తెలుగు సంస్కృతి పదాలుగా తెలుగు పాట నిలిచిన వైనం మనం గమనించవచ్చు.'తెలుగు పాట' విస్తృత పరిధిని దృష్టిలో ఉంచుకొని ఇంకొన్ని జానపదాలను నేడు పల్లె పాటల్ని ముందుగా ప్రస్తావించడం జరిగింది.

లలిత గీతాలే గాకుండా సినీ గీతాలనదగిన – సాహిత్యపు విలువలున్న కొన్ని సినిమా పాటల్ని కూడ చివరలో పరిచయం చేస్తాను. అప్పుడే నాకిచ్చిన "తెలుగు పాట" అనే యీ అంశానికి పూర్తి న్యాయం చేయగలిగినట్లు భావిస్తాను.

**(తరువాయి వచ్చే సంచికలో )**









**With Compliments from:**

Cosmic
Stone & Tile Distributors
475 Jersey Avenue, New Brunswick, NJ 08901
Tel: (732) 937 5400 Fax: (732) 937 6969 www.cosmicstone.com

**Wholesale distributors of:**

***Slabs & Tiles of granite, marble, onyx, crystal glass & engineered stone &***
***Tiles of polished or glazed porcelain, ceramic & concrete***



**Raja Kanukollu**
**Broker Associate**

**Need a full-time, TOP PRODUCING, award winning Real Estate Broker?**

**Put experience to your advantage..... Call Raja!**

*Fluent in Hindi, Telugu and Tamil!!*

Call Raja for a ***FREE*** Market Analysis....just 20 minutes of your time!

Century 21
Real Estate for Your World

***Meet Rajagopal Kanukollu.........***

- Century 21 Centurion Honor Society
- NJAR Silver Award 2005
- 15 Years Real Estate experience
- Broker Associate
- Centurion Award Winner (1999 - 2005)
- Trained in mortgage qualification
- Insurance licensed
- Serving Middlesex & Somerset Counties
- Edison resident for 20 years

**John Anthony Agency**
**1815 Oak Tree Road**
**Edison, NJ 08820**

**Office: (732) 906-2300, x13**
**Cell: (732) 762-1076**
**rajaedison@hotmail.com**

ESTHETIC
DENTAL CARE
COMPLETE ORAL HEALTH SOLUTIONS

**Rajeev K. Upadya, DMD**
**Columbia Commons, Suite 107**
**256 Columbia Turnpike**
**Florham Park, NJ 07932**
**(973) 822-1200**

***Designing the smile of your life… TO LAST A LIFETIME***

## విష్ణుచిత్తీయంలో వేసవి

శ్రీమతి కాశీనాధుని రాధ, డోవర్, న్యూజెర్సీ

జులై వచ్చేసింది. బయట చురుక్కుమని ఎండకాస్తోంది. వేసవిలో ఇంట్లో ఏ. సి. పెట్టుకు కూర్చుని, అప్పుడప్పుడు బి. సి. నాటి పుస్తకాలు చదువుకోవడం నాకలవాటు. ఇవ్వాళ్టి నా వాలు కుర్చీ కాలక్షేపం కృష్ణదేవరాయలవారి ఆముక్తమాల్యద లోని "గ్రీష్మఋతువర్ణన" ".

రాయల వారి ఆముక్తమాల్యద (విష్ణుచిత్తీయం) అంత సులువుగా చదువుకునే పుస్తకం కాదు. నిఘంటువుని పక్కనే పెట్టుకున్నా, గంటు ముళ్ళు పడ్డ పద్యాలని విప్పుకుని ఆస్వాదించడం కష్టమే. మరి ఇంత కొరకరాని కొయ్య మనకెందుకు అంటారేమో ... కమ్మటి బొబ్బట్లో, చక్కని చక్కెరపొంగలో రుచి చూడాలంటే కష్టపడి పద్ధతిగా చేసుకోవాల్సిందే మరి.

ఇక పోతే ఈ వేసవికాలం గురించిన వర్ణనకి సంగతి సందర్భం ఏవిటంటే ..

అనగ అనగా విలుబుత్తూరు అన్న ఊళ్ళో విష్ణుచిత్తుడనే బ్రాహ్మణుడు, మహాభక్తుడు ఉంటాడు. నిరంతరం విష్ణు చింతన లోనే మునిగి పేరు కు తగ్గట్టుగానే విష్ణుచిత్తుడయ్యాడు. పూర్వ జన్మసుకృతం వల్ల భగవత్తత్వాన్ని తెలుసుకుని, చదువులు నిష్ప్రయోజనాలని గ్రహించాడు. దేవుడు స్వామి అని, తాను సేవకుడినని గుర్తించాడు. శ్రీ రంగడి గుడిని శుభ్రం చేసి, ఆదేవుడికి మాలలల్లి, నైవేద్యాలు సమర్పిస్తూ, ఆయనను సేవించుకోవడమే జీవితంగా ఉంటాడు. అతనికి అక్షరాల సహధర్మచారిణి అయిన ఇల్లాలు ఉంది. ఏకాలన,ఏవేళన వచ్చినా, ఆయాకాలాలకు తగిన వంటకాలను వండి, ఇంటికి వచ్చిన అతిథులకి తనివితీర భోజనం పెట్టి ఆదరించడం వాళ్ళకి అలవాటు.

ఇది ఇలా ఉండగా.. మధురకి దగ్గరలో వృషగిరి అనే ఊరు ఉండేది. అక్కడ ప్రతి ఏడాది వేసవి కాలంలో తెప్ప తిరనాళ్ళు జరుగుతుండేవి. ఒకసారి ఆ తిరనాళ్ళని చూడటానికి వచ్చిన పరదేశి బ్రాహ్మణుడొకడు, పనిలో పనిగా మధురా పట్టణాన్ని కూడా చూసి పోదామని అక్కడి కి వెళతాడు. రాత్రికి ఎవరింట్లోనో భోజనం చేసి ఆరుబయట పడుకుని, తోటి బ్రాహ్మణులతో కలిసి సుభాషితాలు, సూక్తులు చెబుతుంటాడు. అదే సమయానికి భోగాలాలసుడైన మత్స్యధ్వజుడు అనే పాండ్యరాజు వేశ్య ఇంటి వైపుకు వెళుతూ తోవలో "వానాకాలానికి కావలసి న సామగ్రిని తక్కిన ఎనిమిదినెలలలోను, రాత్రికి కావలసినదాన్ని పగటి వేళలోను, ముసలితనంలో కావలసిన వాటిని యవ్వనం లోను శ్రమపడి సమకుర్చుకున్నట్టే, మనిషి పరలోకం కోసం ఇహ లోకంలో ఉండగానే తాపత్రయ పడాలి" అన్న ఆ పరదేశి చెప్పిన సూక్తిని విని వైరాగ్యంలో పడతాడు. "పరతత్త్వ నిర్ణయం చేయ మని" పండితులని సభకు ఆహ్వానిస్తాడు. అప్పుడు శ్రీరంగేశుడు విష్ణుచిత్తుణ్ణి ఆ సభకు పంపుతాడు. అక్కడ అతగాడు విష్ణువే విశిష్టదైవమని ప్రతిపాదన చెయ్యడం జరుగుతుంది. అదీ కథ. అంటే మొత్తం కథ అనుకునేరు. ప్రస్తుతానికి మనకి కావలసిన కథ మాత్రమే.

ఇంతకీ మనకు ఇప్పుడు కావలసింది తెప్పతిరణాళ్లకు ముందు వచ్చిన గ్రీష్మఋతు (ఎండల కాలం) వర్ణన. ఇది ద్వితీయాశ్వాసంలో వస్తుంది. ఇంచుమించుగా 25 పద్యాలు. అన్నిటి గురించి మాటాడుకుంటే అదే ఒక గ్రంధం అవుతుంది. అందుకని మచ్చుకి ఆరేడు పద్యాలు చూద్దాం.

కలుములకు, కళలకు కాణాచిగా రతనాలసీమనేలిన రాయలు, కాలుమీద కాలు వేసుకుని కవులతో కాలక్షేపం చెయ్యడం ఒక్కటే కాదు తన జీవితకాలంలో బోలెడన్ని యుద్ధాలు చేశాడు. ఈ రాజుగారు తన దారిలో చూడని చెట్టు, చేమ,పుట్ట, పురుగు,పశువు, పక్షి, మబ్బు, ముసురు,వాన,వరద,దుమ్ము, ధూళి అంటూ ఏవీ లేవు. ప్రకృతి, ప్రజలు, ప్రవృత్తులు, వృత్తులు అన్నిటిని కనిపెట్టి, కాచి వడపోశాడు. ఈ పరిజ్ఞానానికి తన పాండిత్యాన్ని జతకలిపి ఈ సాహితీసమరాంగణ సార్వభౌముడు, "రాజుగారు తలుచుకుంటే దేబ్బలకేం కొదువ" అన్న ట్టు విష్ణుచిత్తీయం అనబడే ఆముక్తమాల్యదలో అన్ని ఋతువులని ఆయా సందర్భాల్లో మస్తుగా వర్ణించాడు.

వేసని అంటే ఏముంది వేడిగాలి, ఒళ్ళు కాలే ఎండ, ఎండిన బావులు,చెరువులు, బీటలు వారిన భూమి, నీటికోసం, నీడకోసం వెదికే పక్షులు, పశువులు, నానా అవస్థలు పడే

# KRISHNA TOURS & TRAVELS

*Latest Models for Comfort & Convenience*
*Manish Parikh*

**908-420-1784**

www.manishtaxiandlimo.com
*Safe and courteous drivers with over 10 years experience*
*All major credit cards accepted*



- Airport Services to JFK, Newark, Laguardia Philadelphia and other airports
- Casino Trips to Atlantic City, NJ, Foxwoods and Mohegans, CT
- US and Canada sight seeing Tour Packages (includes Washington D.C., Hershey Park, PA. New York City, Niagara Falls etc)
- Weddings, Sweet 16, Social and Bachelor Parties group transportation.

www.manishtaxiandlimo.com
manish@manishtaxiandlimo.com






# KRISHNA TOURS & TRAVELS

*Latest Models for Comfort & Convenience*
*Manish Parikh*

**908-420-1784**



ALL AIRPORTS AND CASINO TRIPS
SIGHT SEEING TOUR PACKAGE
FOR NEW YORK, WASHINGTON D.C.
NIAGARA FALLS
AND MANY OTHER DESTINATIONS
NEW YORK NIGHT LIFE
SWEET 16 & GIRLS/LADIES NIGHT OUT
SOCIAL & BACHELOR PARTIES

www.manishtaxiandlimo.com manish@manishtaxiandlimo.com

*Safe and courteous drivers with over 10 years experience*

మనుషులు. కవి చేత బడ్డ ఈ వస్తువులన్నీ ఎలాంటి కమనీయ దృశ్యాలుగా మారాయో చూడండి. ఎండల బాధకి ఉపశమనం కోసం మనుషులైతే నానా రకాల తాపత్రయాలు పడతారు. మరి పశువుల సంగతో? ముందుగా ఆయన వేసవిలో చూసిన పశువుల గురించి ఏవి రాశాడో చూడండి

*చ. సరియగు నిట్టివెట్ట నివి సర్వమునంచట మీఁది సృష్టి కై,*
*శరధిపదిఙ్మరుజ్జ్వలితచండతరాతపవహ్ని నాఱఁగా,*
*గరువు లజుండు వీని పయిఁ గట్టె ననన్ గనుపట్టె, వెచ్చల*
*న్గరి కిరి కాస రాంగములఁ గప్పిన రొంపులు నంటి యారగన్.*

***(ఆముక్త .ద్వితీయాశ్వాసం.ప. 47)***

వెచ్చలన్, కరి,కిరి,కాసర అంగములన్ కప్పిన రొంపులు, అంటి ఆరగన్, అజుండు, ఇట్టి వెట్టన్ ఇవి సర్వమున్ సరియగున్ అంచున్, అట మీది సృష్టికై , వీని పయిన్ శరధిప దిక్ మరుత్ జ్వలిత చండతర ఆతప వహ్నిన్ ఆఱగాన్, కరువులు కట్టెననన్ కనుపట్టె. అన్నది అన్వయం. అంటే ... మహా వేడిగా ఉన్న ఈ ఎండబాధకి ఏనుగులు, పందులు, దున్నపోతులు బురదలో దొర్లుతున్నాయి. వాటి వంటికి అంటుకున్న బురద వెంటనే ఎండి ఆరిపోతోంది. ఇది ఎలా ఉందంటే ...

గ్రీష్మ తాపానికి ఈ జంతుజాలం అంతా నశించిపోతుందేమో అని భయపడి, ఆ బ్రహ్మ దేవుడు, తరువాత తనసృష్టి చేసుకోవడానికి, ఆ జంతువుల వంటికి అంటిన బురదని, పడమటి గాలి చేత మరింత వేడెక్కిన ఎండ అనే నిప్పుతో కాల్చి మూసలు (నమూ నాలు) కట్టు కున్నాడా! అన్నట్టు ఉందట. జంతువులు బురదలో పొర్లడం, బొమ్మలు చేసే వాడు మూసలు చేసుకోవడం అన్నవి రెండు అతి సామాన్యం అయిన విషయాలే, అయితే ఈ రెండిటికి ముడిపెట్టి ఆ బ్రహ్మని బొమ్మల వాడిగా చూపించిన రాయల ప్రతి భ మాత్రం అసామాన్యం అనే చెప్పాలి.

*మ. ధవధూమంపుఁ దమంబు లోఁ దమరస ద్రవ్యంబుఁ బంకేజబాం*
*ధవు భాను ప్రతతు ల్హరింపఁ గుయి వెంట న్వెళ్ళు శూన్యోరు కూ*
*పవితానం బనఁ జూడఁ జూడ బుడమిన్పాటిల్లి పై విప్పులై*
*యవసం బంచుల నాడఁ గా నెగసె వాత్యాళి న్రజశ్చక్రముల్*

***(ఆముక్త .ద్వితీయాశ్వాసం.ప.48)***

అన్నది మరో పద్యం. ఇది ఎండుగడ్డిదుబ్బులతో బాటు పైకి లేస్తున్న సుడి గాలుల వర్ణన. ముందుగా అన్వయం చెప్పుకుందాం.

మొదటి భాగం: తమ రసద్రవ్యంబున్(తమ నీరుఅనే ధనాన్ని) పంకేజబాంధవు భాను ప్రతతుల్(సూర్యకిరణాలు) ధవధూమంపుఁ (గాడ్పులు గా లేస్తున్న పొగలు అనే), తమంబులోన్(చీకటిలో) హరింపన్(దొంగిలించగా), కుయి వెంటన్ వెళ్ళు(కుయ్యో మని మొరపెట్టుకుంటు వెళుతున్న), శూన్య ఉరు కూప వితానంబు అనన్(నీరుఇంకి పోయిన బావులేమో అన్నట్లు)

రెండవ భాగం: వాత్య + ఆళిన్ (సుడిగాలి సమూహాల చేత రేపబడిన) రజః చక్రముల్(ధూళి సుడులు) చూడ చూడన్, పుడమిన్ పాటిల్లి(భూమి పై ఉండి), పైన్, విప్పులు ఐ(విశాలమై), యవసంబు(ఎండుగడ్డి) అంచులన్ ఆడగాన్, ఎగసెన్(పైకి లేచాయి).

ఇందులో రెండవ భాగంలో జరుగుతున్నది ఇది. మంచి ఎండల్లో వేడిగాలులు వీచి నేలనున్న ధూళిని సుడులుకట్టి పైకి లేపుతున్నాయి. కింద సన్నగా మొదలై రాను రాను వెడల్పుగా అవుతున్న ఆ గుండ్రపు సుడుల అంచులని ఎండిన గడ్డిదుబ్బులు గుండ్రంగా కదులుతూ పైకి వెళుతున్నాయి.

పైన కనబడుతున్న దృశ్యం ఎలా ఉందో మొదటి భాగంలో చెబుతున్నాడు కవి. సెగలు, పొగలు కక్కుతున్న ఈ ఎండలో ఆ సూర్యుడి కిరణాలు బావుల్లో ఉన్న నీళ్ళని దొంగిలించి పోయాయి. ఎండి నీరులేని ఈ వట్టి బావులు" నీకిరణాలు ఏం చేసాయో చూడు" అని ఆ కిరణాలకు ప్రభువైన సూర్యుడితో మొర పెట్టుకోవడానికి వేళుతున్నాయా.. అన్నట్టుందిట. సుడుల మధ్య ఉన్న శూన్యతని నీరు ఇంకిన బావుల లాగాను, సుడిగాలి చేస్తున్న రొదను, కుయ్యో మని మొరపెట్టుకోవడంగాను ఊహించడం కవి ప్రతిభ.

*తే. ఎసఁగు కట్టావిక్రియ నావి రెగయ, బగటి*
*యెండ యుడుకాఱకుండు భూమండలమునఁ*
*బొలిచె మాపటఁ బండువెన్నె ల, చకోర*
*పోత వితతికిఁ జాఁపట్టు వోసినట్టు.*

***(ఆముక్త .ద్వితీయాశ్వాసం.ప.60)***

# SUBRAHMANYAM GANTI

## M.D., F.A.A.P

*Kind and gentle care for your child*

**Board Certified in Pediatrics**

Limited to infants, children and adolescents

***906 Oak Tree Road***
***Suite E***
***South Plainfield, NJ 07080***
**(908) 822-1181**

*OPEN – Monday to Saturday*
*Weekends & Evenings Available*

*By Appointment Only*
*Most Insurances Accepted*

*Affiliated to JFK, St. Peters & Robert Wood Johnson Hospitals*

అన్న పద్యంలో వేసవికాలపు వెన్నెలను వర్ణిస్తున్నాడు కవి. పగలు కాచిన ఎండ తాలూకు వేడిసెగలు భూమి మీద ఆర కుండానే, రాత్రి వెన్నెల పిండారబోసినట్టు వచ్చేసింది. కానీ భూమ్మీద ఆవిర్లు కక్కుతున్న కుతకుతలు ఇంకా అణగ లేదు. ఇదంతా చూస్తుంటే ... ఆ తెల్లటి వెన్నెల, భూమి అనే వేడి పెనం మీద పిల్ల చకోర పక్షుల కోసం పోసిన చాపట్టు లాగ ఉందట. ఇలా దోసె పోస్తుంటే వచ్చే ఆవిరి పొగలని గుర్తుపెట్టుకుని వర్ణించిన రాజు రాయలొక్కడే అనుకుంటాను.

తిండి విషయం మాట్లాడుకుంటున్నాం కదా మరో అడుగు వెనక్కి వేసి, అంటే మరో పది పేజీలు వెనక్కి తిప్పి ప్రథమాశ్వాసంలోకి వెడితే అక్కడ విలుబుత్తూరులో ఉన్న విష్ణుచిత్తుడు వేసవిలో తన ఇంటికి వచ్చిన అతిథులకి ఇలా భోజనాలు పెడుతున్నాడు.

చ. ***తెలినులివెచ్చ యోగిరముఁ దియ్యని చారులుఁ దిమ్మనంబులున్***
***బలుచని యంబళుల్ చెఱకుపాలిడనీళ్ళు రసావళుల్ఫలం***
***బులును సుగంధిశీతజలముల్వడపిందెలు నీరుఁ జల్లయు***
***న్వెలయఁగఁ బెట్టు భోజనము వేసవిఁ జందనచర్చ మున్నుగన్***

***(ఆముక్త .ప్రథమాశ్వాసం.ప. 81)***

అంటే ... వేసవిన్ = ఎండాకాలంలో, చందన చర్చ మున్నుగాన్ = గంధం పూయటంతో మొదలు పెట్టి(వచ్చిన అతిథులకి), తెలినులి వెచ్చ యోగిరము= కొంచంగా మాత్రమే(ఎక్కువ వేడి అయితే ఈ కాలం లో తినడం కష్టం) వేడిగా ఉన్న తెల్లటి అన్నం, తియ్యని చారులు, తిమ్మనంబులు= మజ్జిగపులుసులు, పలుచని అంబళ్ళు = పలుచని గంజి, చెఱకు పాలు, ఎడనీళ్ళు = లేత కొబ్బరి నీళ్ళు, రసావళుళ్ ఫలంబులు = రసవంతమైన పళ్ళు , సుగంధిశీత జలములు = సువాసనతో కూడిన చల్లటి నీళ్ళు, వడపిందెలు = ఆరబెట్టిన లేత మామిడిపిందెలు , నీరు, చల్లయు = మజ్జిగ, వెలయగ = ఒప్పుతుండగా, భోజనము పెట్టు.

బయట ఎండ మండుతుంటే ఆ వేడికి ఆపసోపాలు పడుతూ, ఏ పనీ లేకుండా కూర్చోవడం కూడా కష్టమే. అలాంటిది.. విష్ణుచిత్తుడు, అతని భార్య, తమ ఇంటికి వచ్చిన వాళ్ళకు, శ్రమని తొలగించే విధంగా చల్లని, తియ్యని పదార్థాలను, వండి, వడ్డించి మరీ పెడుతున్నారు భోజనం. గ్రీష్మ ఋతువులో పగటి వేళ ఎక్కువ అవుతుంది. మరి అందుకే ఈ దేశం(అమెరికా) వాళ్ళు "డే లైటు సేవింగ్ " అంటూ గడియారాలని ముందుకు తిప్పుతారు. మన ప్రాచీనకవులు సుదీర్ఘమైనన పగళ్ళని ఎన్నో రకాలుగా వర్ణించారు, సమర్ధించారు. రాత్రి తరిగి, పగలు పెరగడం అన్న ఈ విషయాన్ని కృష్ణ రాయలు వర్ణించిన విధం ఇది.

***చ. పడమర వెట్టు నయ్యుడుకు ప్రాశన మొల్లక కూటిపేదలై***
***బడలిక నూడునచ్చెలువ ప్రగ్గములన్ రవియాజ్ఞ మాటికిన్***
***ముడి యుడఁబిచ్చుగుంటు రథమున్ న్నిలుప న్పయనంబు సాగమిన్***
***జడను వహించె నాఁగ దివసంబులు దీర్ఘము లయ్యె నత్తరిన్ .***

***(ఆముక్త .ద్వితీయాశ్వాసం.ప.49)***

పడమటి దిక్కునుంచి వేడి గాడ్పులు రావడం, పగళ్ళు దీర్ఘం కావడం అన్నవి వేసవికాలానికి సహజం. "ఉరగః పన్నగో భోగీ జిహ్మగః పవనాశనః" అని అమరం. పాములకి గాలి ఆహారం. దీన్ని ఆధారంగా చేసుకుని కవి చేసిన ఊహ ఇది. సూర్యుడి రధానికి సారధి వినత కొడుకు, గరుత్మంతుడికి అన్న అయిన అనూరుడు అనే కుంటివాడు (పిచ్చుకుంటు). సూర్యుడి రధానికి పగ్గాలు పాములు.

ఇంతకుముందు విష్ణుచిత్తుడు తన అతిథులకి శ్రమ తీర్చే విధంగా నులివెచ్చని అన్నంతో మజ్జిగ పులుసు,చల్లవేసి మరీ పెడుతున్నాడు. మరీ ఇక్కడో ... పడమటి నుంచి వచ్చే వేడిగాలి ఆ పాములకి భోజనం, అసలే ఎండ మండిపోతుంటే ఆ వేడి అన్నం ఎవరు తినగలరు. అందుచేత ఆ పాములు పస్తున్నాయి. దాంతో వాటికి శోష వచ్చి సొమ్మసిల్లి పోయి, జారిపోతుండగా అనూరుడు సూర్యుడి ఆజ్ఞ ప్రకారం రధాన్నిమాటిమాటికి ఆపి, వాటిని మళ్ళీ మళ్ళీ ముడి వేసే ప్రయత్నంలో ఉన్నాడు. దానివల్ల ప్రయాణం కూడా కుంటుపడి పగళ్ళు దీర్ఘం అయ్యాయేమో అన్నట్టుగా ఉందట.

***తే. తోఁటఁ బగ లుండి, మల్లెలు దుఱిమి, కావు***
***లమర మాపైన నిక్షు యంత్రముల కొయ్యఁ***
***జేరు ప్రజ వొల్చె భావి వృష్టికిని గ్రుడ్డు***
***తో మధురిమేచ్చ డిగు నెఱ్ఱచీమలనగ.***

***(ఆముక్త .ద్వితీయాశ్వాసం.ప.70)***



# Would you like to straighten your smile?

## 5 Reasons why braces at our orthodontic practice is right for you

★ ***Ask Friends and Neighbors who they use or who they've heard is the best.***
We've earned our reputation in the community with over 25 years of more than satisfied parents and patients. We're confident that when you ask... our name will be the one they mention.

★ ***The Atmosphere is one that your child likes and you like.***
Ours is a friendly, family atmosphere (Check us out...Anytime)

★ ***The Doctor always communicates with the patient and parent.***
You always receive clear, consistent and understandable communication ... Every Visit!

★ ***Your needs are considered when scheduling and rescheduling appointments.***
We're open 5 days a week, and we have early AM (7am) and evening hours (until 9:00 p.m.) available weekly to accommodate your child's after school activities and/or your hectic schedule.

★ ***You receive assistance with insurance and payment plans.***
We offer in-house interest free budget plans and we can charge your credit card, debit card or flex card monthly for your convenience. We also participate with Care Credit.

We Are In-Network providers with: GUARDIAN, DELTA DENTAL, UNITED CONCORDIA, Horizon, MetLife, Aetna, CIGNA and many more

Sterritt, D'Avanzo, Vives
RARITAN VALLEY Orthodontics

Somerville/Bridgewater
Branchburg
901 U.S. Hwy 202
Raritan, NJ 08869
908-231-1860
**www.fivestarorthodontics.com**

# $500 off Orthodontic Treatment

Must present this ad at consultation. Not valid with any other offer or prior services.
offer expires July 31, 2011

పై పద్యం లో పగటి వేళ వేడికి తట్టుకోలేక తోటలలో గడిపి, సాయంకాలం చల్లదనం కోసం మల్లెలని తల్లో పెట్టుకుని, కావిరంగు దుస్తులు వేసుకుని, చల్లని,తియ్యని చెరుకురసం కోసం చెరుకు గానుగల వైపుకు వెళ్తున్న ప్రజల వర్ణన. బహుశా ఈ దృశ్యాన్ని రాయలవారు అంతస్తుల అంతఃపురం నుంచి చూసి ఉంటారు. అంత ఎత్తునుంచి చూసినప్పుడు కింద ఉన్న వస్తువులు చిన్నవిగా కనబడతాయి. మనుషులు చీమల్లా కనబడతారు. సరిగ్గా దాన్నే వర్ణిస్తున్నారు.

ఎండాకాలం తరవాత వచ్చేది వర్షాకాలం. అందుచేత రాబోయే వానల నుంచి కాపాడుకోవడానికి ఎర్రచీమలు తమ గుడ్లని సురక్షితమైన ప్రదేశానికి తీసుకుపోతాయి. తీపివైపుకు వెళ్లడం కూడా చీమల లక్షణమే. తలలో తెల్లటి మల్లెలు పెట్టుకుని, కావిరంగు బట్టలు వేసుకుని, చెరుకు గానుగల వైపుకు వెళ్ళే ప్రజలని గుడ్డు నెత్తిన పెట్టుకుని వెళుతున్న ఎర్రచీమలుగా అనుకోవడం ఎంత చక్కటి ఊహ.

ఎండ,వాన,చలి ఇవన్నీ జరుగుబాటున్నవాడు తప్పించు కోగలడేమో కాని, పొట్టకూటికోసం తాపత్రయ పడేవారికి పని పాట్లు తప్పవు మరి. వేసవి కాలపు ఉదయాన పొలం పనులు చేసే వాళ్ళ పనులనే కాదు, పాటలని కూడా వదిలిపెట్టలేదు రాయలవారు.

*శా. ప్రాతర్వేళల నట్టివెట్ట సొగసై పాటిల్లె; గుంభోంభనో*
*ద్భూతాంబుధ్వనివాద్యమై మరుదధఃపుంజీభవత్పాటల*
*వ్రాతామ్రేడితసిక్తభూసురభిళారామాంబుకుల్యాబహు*
*స్రోతస్సంధుల నంధుయంత్ర నతికృత్ప్రోద్గీత గేయౌఘముల్.*
*(ఆముక్త .ద్వితీయాశ్వాసం.ప.55)*

కూలి నాలి చేసుకునే వాళ్ళు అలసట తెలియకుండా పనిచేసే టప్పుడు పాటలు పాడుకోవడం మామూలే.

ప్రాతర్వేళలన్ = ఉదయాన, అట్టివెట్ట= అలాంటి వేసవిలో, మరుత్ = గాలిచేత, అధః = క్రింద, పుంజీ భవత్=దట్టంగా రాలుతున్న, పాటల వ్రాత= పాటల పుష్పాల గుంపులతో, ఆమ్రేడిత = రెండుసార్లు, సిక్త = తడిసిన(వాటి మకరందంతో) , భూసురభిళ = నేల చేత సువాసనలు చిమ్ముతూ, ఆరామ= తోటయొక్క , అంబు కుల్యా= నీటి కాలువల, బహు స్రోతః సంధుల= చాలా ప్రవాహాల యొక్క మధ్య భాగంలో, అంధుయంత్ర = బావుల ఏతాములకు, నతికృత్= వంగిన వారిచేత, ప్రోద్గీత = గొంతెత్తి పాడిన, గేయ ఓఘముల్ = పాటలు (చాలా పాటలు) కుంభ = కుండలను, ఉంభన= ముంచటం చేత, ఉద్భూత = పుట్టిన, అంబుధ్వని= నీటి శబ్దము, వాద్యమై = మద్దెల వాద్యము కాగా, సొగసై పాటిల్లెన్= చాలా అందంగా ఉంది.

ఉదయాన్నే తోటలో ఏతాము తొక్కే వారు శ్రమ తెలియకుండా ఉండేందుకు ఎలుగెత్తి పాటలు పాడుతున్నారు. బావిలో మునుగుతున్న కుండల శబ్దం వాళ్ళ పాటకు మద్దెల వాద్యం లాగ ఉన్నదట. దీనితో బాటు పంటకాలువల మధ్య పాటల పుష్పాలతేనెతో తడిసిన నేల, సువాసనలను వెదజల్లుతూ మరింత మనోహరంగా ఉందట. దీనిలో అలంకారం స్వభావోక్తి. అంటే ఉన్నది ఉన్నట్టు చెప్పడం. అలాగే విష్ణుచిత్తుడు వేసవిలో వడ్డిస్తున్న భోజనాలు కూడా స్వభావోక్తిలో చెప్పినవే. రాయల కలం నుంచి పుట్టిన స్వభావోక్తి కూడా ఠీవిగా,దర్జాగా నడుస్తుంది. ఆరుద్రగారు తమ సమగ్రాంధ్రసాహిత్యంలో "రాయలవారి స్వభావోక్తులు సైతం నేలమీద నడవవు. ఏనుగులెక్కినట్టు ఎత్తునే ఉంటాయి." అంటూ ఈ సంగతినే అతి చక్కగా చెప్పేరు.

కృష్ణదేవరాయలు తన ఆముక్తమాల్యదలో ఇంచుమించు నాలుగో వంతు పద్యాలు ఋతువర్ణనకే కేటాయించుకున్నాడు. ప్రతి పద్యంలో కనబడే అత్యద్భుతమైన భావనలు, కల్పనలు, అలంకారాలు ఋతువర్ణనలో ఆయనకి ఆయనే సాటి అని మనచేత అనిపిస్తాయి.

ద్వితీయాశ్వాసంలో మధురా పట్టణంలో మేడలు ఆకాశాన్ని అంటుతున్నాయని వర్ణిస్తున్న సందర్భం ఇది ....

"రాత్రివేళ ఆ ఊళ్ళో మేడలలో ఉండే స్త్రీలు రతి క్రీడలో ఉండగా వాళ్ళ మెడలోని ముత్యాల హారాలు తెగి చిందరవందరగా పడ్డాయి. మర్నాడు పనివాళ్ళు నేలపై పడ్డ పువ్వులతో బాటు ఈ ముత్యాలను కూడా తుడిచి బయట పారబోసారుట. మేడలేమో మబ్బుల్లో ఉన్నాయి. అందుకని ఆముత్యాలు మేఘాల మీద పడి ఉండి, వానవచ్చినప్పుడు మళ్ళీభూమి మీద పడ్డాయి. అందువల్లే మేఘాల్లో ముత్యాలుంటాయని అంటారు. అంతే కాని సముద్రంలో కాక ముత్యాలు మరో చోట పుడతాయా?" (ఆముక్త .

# SUMA FOODS

**Teluguvaari Abhimaana Ruchi**

Quality, Taste
and Service

Ganesh
Murti





Snacks & Sweets by mail
For all your festival needs
Bobbatlu, Khaja, Kajjikaya
Mixture, Burelu and more

We ship anywhere
in the world

Fine Indian catering (Veg/Non-veg)
Event planning & management
Welcome packs & Gift packs
On-site preparation for
Weddings, Munj and
other large events

1184 Cozzens Lane, North Brunswick, NJ 08902 **(732) 940-1300** **sumafoods.com**

## Asalatha "Asha" Vikuntam

Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

## Abrams, Hutchinson & Associates

**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**

ద్వితీయాశ్వాసం.ప.11) ఇక్కడ "ఉదధిన్ తక్క పుట్టునే ముత్య ముల్" అంటాడు రాయలు. ముత్యాల కోసం, అంబుదాల (మబ్బులు) వెంట పడక్కర్లేదు, అంభోధులలో (సముద్రాలు) దిగక్కర్లేదు. ఏరుకునే ఓపిక ఉండాలి గాని రాయల వారి ఆముక్తమాల్యద నిండా ముచ్చటైన వర్ణనాముత్యాలు కోకోల్లలు.

## ద గ్రేట్ బ్రాడీపేట (గుంటూరు) మ్యూజిక్ బ్యాండ్

**డా. వై. వి. రమణ గుంటూరు, ఇండియా.**

**ముందుమాట:** ఇవన్నీ నా చిన్ననాటి స్నేహితుల జ్ఞాపకాలు. ఇది పూర్తిగా నా సొంతగోల. ఓ స్నేహితుడి కోసం నేన్రాసుకున్న తీపి జ్ఞాపకం. ఇది నా రాత కాబట్టి, నాకు బాగుంది. మీకు విసుగనిపించవచ్చు. అయినా చదివేస్తాం అంటే.. మీ ఇష్టం! టీవీలో ఏదో అమితాబ్ బచ్చన్ పాత సినిమా వస్తుంది. ఓ రెండు నిమిషాలపాటు కన్నార్పకుండా అమితాబ్ ని అలానే చూస్తుండిపొయ్యాను. గతమెంత ఘనము! రోజులెంత తొందరగా మారిపోయ్యాయి! నేనొకప్పుడు ఇదే అమితాబ్ ని చూస్తూ మైమరచి పొయ్యేవాణ్ని. అమితాబ్ రేఖతో రొమేన్స్ చేస్తుంటే పులకరించిపొయ్యేవాణ్ని. అతని ఫైటింగులు చూస్తూ పరవశించిపోయేవాణ్ని. ఇప్పుడు అదే అమితాబ్ ని చూస్తుంటే పులకరింత, పలవరింత కాదు గదా.. కనీసం చక్కలిగింత పెట్టినట్లుగా కూడా లేదు! కారణమేమి? వందోసారి రాస్తున్నాను.. ఈ భూమండలమునందు అత్యంత సుందర ప్రదేశం మా గుంటూరు. ఎవరికైనా అభ్యంతరం ఉంటే గుంటూరు సివిల్ కోర్టులో కేసు వేసుకోవచ్చు. అందుకలదు మా బ్రాడీపేట గ్యాంగ్. మా బ్రాడీపేట సందుల్లో, గొందుల్లో విపరీతంగా క్రికెట్ ఆడేవాళ్ళం. మా సందు బౌలర్లలో డెనిస్ లిల్లీ, మైఖేల్ హోల్డింగుల్నీ.. గల్లీ బ్యాట్స్ మెన్లలో విశ్వనాథ్, సోబర్సుల్నీ చూసుకుని ముచ్చటనొందేవాళ్ళం. మాకు విపరీతంగా సినిమాలు చూసే గొప్పఅలవాటు కూడా ఉంది. అప్పటికి మా సినీ వీక్షక ప్రస్థానం విఠలాచార్య కత్తియుద్ధాలతో మొదలై.. రామారావు ఫైటింగుల మీదుగా పయనించి.. అమితాబ్ బచ్చన్ హిందీ సినిమాల వద్దకి చేరుకుంది.

గుంటూర్లో అమితాబ్ బచ్చన్ సినిమాలు ఎక్కువగా రంగమహాల్లోకి, తక్కువగా విజయలక్ష్మిలోకి వచ్చేవి. ఏ సినిమా ఏ హాల్లోకి వచ్చినా ఒక్కోసినిమా ఒకటికి రెండుసార్లు చూసే వాళ్ళం. మాకదో దీక్ష, నోము, యజ్ఞం, వ్రతం. అమితాబ్ సినిమాలకి మొదట్రోజు జనం ఎక్కువగా ఉండేవాళ్ళు. స్త్రీల టికెట్ కౌంటర్ వద్ద క్యూ పొట్టిదిగానూ, పురుషుల కౌంటర్ వద్ద క్యూ పొడవుగానూ ఉండేది. మా రావాయ్ గాడు ఆడవాళ్ళ టికెట్ కౌంటర్ల వద్ద చేతులోని రూపాయిల నోట్లు చూపుతూ, ఊపుతూ.. అత్యంత దీనంగా, జాలిగా 'అక్కా టికెట్! అమ్మా టికెట్!' అంటూ టికెట్లు తీసివ్వమని యాచించేవాడు. వీడి దొంగమొహాన్ని చూసి ఎవరో ఒక మహాతల్లికి గుండె కరిగేది. తత్ఫలితంగా మా చేతిలో టికెట్లు పడేవి.

అమితాబ్ సినిమాల్లో కిశోర్ కుమార్ పాటలుండేవి. అవి మిక్కిలి మధురంగా మనసును మైమరపించేవి. అమితానందంతో అమితాబ్ సినిమాని చూసిన మమ్మల్ని.. సినిమా తరవాత కిశోర్ గానమాధుర్యం ఆర్.డి.బర్మన్, లక్ష్మీకాంత్ ప్యారేలాల్ ట్యూన్లలో హచ్ కుక్కలా వెంటాడేవి. సింగిల్ మాల్ట్ విస్కీలా మత్తెక్కించేవి. ఇక్కడిదాకా పెద్ద విశేషం కాదు. ఇట్లాంటి అనుభూతులు దాదాపు అన్ని స్నేహబృందాలకి అనుభవమే. అయితే మాకు ఇక్కణ్నించే చాలా పని మొదలయ్యేది. మా బ్రాడీపేట గ్యాంగ్ లో అతి ముఖ్యుడు సూర్యం. హిందీ సినిమాల ప్రేమికుడు. 'పొద్దస్తమానం హిందీ సినిమాలేనా?' అని గింజుకునే నన్ను.. నా జుట్టు (ఆ రోజుల్లో నా తలకి ఫుల్లుగా జుట్టుండేది) పట్టుకుని మరీ లాక్కెళ్ళేవాడు. సినిమా చూసిన సూర్యాన్ని కిశోర్ కుమార్ అవహించేవాడు.. పూనేవాడు. వెంటనే తీవ్రాతి తీవ్రంగా కిశోర్ కుమార్ పాటల్ని అందుకునేవాడు.

బ్రాడీపేట రెండోలైన్ తొమ్మిదో అడ్డరోడ్డులో ఓంకార్స్ టైప్ ఇన్స్టిట్యూట్ ఉంటుంది. దాని ఎదురుగా మా సూర్యం ఇల్లు. అది మా బ్రాడీపేట గ్యాంగ్ హెడ్ క్వార్టర్స్. అక్కడ మేం ఒక ఆర్కెస్ట్రా కూడా డెవలప్ చేశాం. ఆర్కెస్ట్రా లీడ్ సింగర్ సూర్యం. ఒకడు

# BALACHANDAR JAYARAMAN

**CERTIFIED PUBLIC ACCOUNTANT**
**BUSINESS CONSULTANT**
**282 SAVOY AVENUE**
**EDISON, NJ 08820**

**Email: balajayaraman@msn.com**
**732-539-0924 (tel)**
**732-382-3151 (fax)**

**Member: AICPA**
**Member: NJSCPA**

**Licensed as CPA in NJ & IL**



**Free Initial Consultation** **Low Cost / High Quality Service**

**Prompt & Individual Attention by a CPA**

**On-Time Performance** **High Customer Satisfaction**

- *Tax Planning and Preparation*
- *Accounting and Auditing Services*
- *New Business Setup*
- *Financial Statements: Compilations, Reviews & Audits*
- *Sales Tax and Payroll Tax Returns*
- *Financial and Compliance Services for Government Programs*
- *For Corporations, Partnerships, Individuals, LLC/ LLP & Non-Profits*

*CALL ME AT 732-539-0924*

తుప్పుపట్టిన బుల్ బుల్ ప్లే చేస్తాడు. ఇంకోడు దుమ్ము పట్టిన మౌతార్గాన్. ఇట్లా ఎవరికీ దొరికిన వాయిద్యంతో వాడు రెడీ అయిపోయ్యేవాడు. ఇక్కడ మాది ఇండియ న్ ఒలింపిక్స్ స్ఫూర్తి (ఏం వాయించాం, ఎంత బాగా వాయించాం అన్నది ప్రధానం కాదు.. అసలు ఆర్కెస్ట్రాలో ఉన్నామా లేదా అన్నదే పా యింట్). ఇప్పుడు కొంచెంసేపు నా గిటార్ గోల. నేనో గిటార్ కొనుగోలు చేసి శిక్షణ నిమిత్తం ఆర్.అగ్రహారంలో ఒక గిటార్ టీచర్ దగ్గర చేరితిని. ఆయన ఎంతసేపటికీ ఏదో నోట్స్ ఇచ్చి (అది నిలువు అడ్డగీతలతో ఉండేది) ప్రాక్టీస్ చెయ్యమనేవాడు. నాకు వేళ్ళు మంట తప్ప ఏదీ పలికి చచ్చేదికాదు. మొత్తానికి కిందామీదా పడి "కం సెప్టెంబర్" ప్లే చెయ్యడం నేర్చుకున్నాను. దాన్నే కొంచెం మార్చి 'The Good, the Bad and the Ugly' (అంటూ) ప్లే చేసేవాణ్ణి. కావున మా గ్రూప్ లో నేనే లీడ్ గిటారిస్టునని అని వేరే చెప్పక్కర్లేదనుకుంటా! ఒక్క ఇంస్ట్రుమెంట్ కూడా తెలీని మా రావాయ్ గాడు అత్యుత్సాహంగా ఆర్కెస్ట్రాలో ఇరుక్కునే వాడు. ఇంట్లో అటక మీద నుండి పెద్ద బొచ్చె దించి దాన్ని బోర్లేసి పుల్లల్తో వీరబాదుడు బాదేవాడు. వాడు మా డ్రమ్మర్! పాట పాడటం రానివాళ్ళు, తమ బొంగురు గొంతులతో లీడ్ సింగర్ కి గొంతు సాయం చేసేవాళ్ళు. వాళ్ళని కోరస్ సింగర్స్ అందురు. ఆ రోజుల్లో ఇళ్ళల్లో టేప్ రికార్డర్ ఉండటం కాదు.. చూసినవాళ్ళూ తక్కువే (ముప్పైయ్యేదేళ్ళ క్రితం ఇళ్ళల్లో రేడియో ఉండటమే గొప్ప)! మా సూర్యం ఇంట్లో నేషనల్ పానాసోనిక్ టేప్ రికార్డర్ ఉండేది. అదిచూసి కొందరు ఆశ్చర్యంతో నోరు వెళ్ళబెట్టేవాళ్ళు. (అసలు ఆ టేప్ రికార్డర్ ఉండటం మూలానే మేం ఆర్కెస్ట్రా సిద్ధం చేశాం). మెయిన్ హాల్ పక్క నున్న ఒక చిన్న రూం మా రికార్డింగ్ స్టూడియో. గాయకుడు, వాయిద్యగాళ్ళు ఇరుక్కుని చాపల మీద కూర్చునేవాళ్ళం. ఇంతమంది ఇన్నిరకాలుగా ఆర్కెస్ట్రాలో ఇరుక్కు న్నా ఇంకొందరు మిగిలిపోయ్యేవాళ్ళు. వాళ్ళు self-employment scheme quota లో సంగీత దర్శకుల అవతారం ఎత్తేవాళ్ళు.

అనగా.. లక్ష్మీకాంత్ ప్యారేలాల్, శంకర్ జైకిషన్ స్టయిల్లో చేతులు పైకెత్తి.. పైకికిందకీ ఊపూతూ ట్రూప్ మొత్తం తమ చేతిసన్నల్లో ఉండేట్లు చేసుకునేవారు. ఎవరెవరు ఏ బిట్ ఎలా వాయించాలి అన్నది 'డిస్కస్' చేసుకుని.. ఇంకొద్దిసేపు ముఖ్యగాయకుడైన సూర్యంతో మరింత లోతుగా 'డిస్కస్' చేసి.. 'రెడీ! వన్.. టూ.. త్రీ.. ' అనే countdown తో ఆర్కెస్ట్రా ఫుల్ స్వింగ్ తో మొదలయ్యేది. ఆర్కెస్ట్రా ఎంత రిచ్ గా ఉన్నప్పటికీ గాయకుడి వాయిస్ ని డామినేట్ చెయ్యరాదు అనే గొప్ప సాంకేతిక విశేషం మాకు అప్పుడే తెలుసు. అంచేత సూర్యాన్ని మైక్రోఫోన్ కి దగ్గరగా కూర్చోబెట్టి పాడించేవాళ్ళం. ఆ సత్తుబొచ్చెల డ్రమ్మర్ గాణ్ణి దూరంగా ఉంచేవాళ్ళం. తప్పదు మరి.. ఒక quality output కోసం ఆ మాత్రం ప్లానెయ్యాలి. ఈ విధంగా కిశోర్ పాటల్ని రికార్డ్ చేసుకునేవాళ్ళం. పిమ్మట మైసూర్ కేఫ్ లో శంకరనారాయణ పర్యవేక్షణలో ఇడ్లీ సాంబార్ గ్రోలి, కాఫీ సేవించి, క్రేన్ వక్కపలుకుల రుచితో సేద తీరేవాళ్ళం. ఆ తరవాత మేం రికార్డ్ చేసుకున్న పాటల్ని పదేపదే replay చేసుకుంటూ వినేవాళ్ళం. నాకా పాటలు వీనులు విందుగా ఉండేవి. కాకి పిల్ల కాకికి ముద్దు అని అనుకోకండి. ఒట్టేసి చెబుతున్నా. అదొక మధురమైన గానం. అద్భుతమైన ఆర్కెస్ట్రా!

'వాళ్ళు రికార్డ్ చేసిన పాట వింటుంటే పిశాచాలు పాళీభాషలో చేస్తున్న మృత్యుఘోషలా ఉంటుంది. కంకరరోడ్డు మీద చేస్తున్న సైనిక కవాతు వలె ఉంటుంది. ఆ ఆర్కెస్ట్రా విమానం కూలిపోతున్నట్లుగా భీకర శబ్దాలతోనూ, తోకతెగిన ఊరకుక్క రోదనలా పరమ దరిద్రంగానూ ఉంటుంది.' అని మా శత్రువర్గ దుష్ప్రాధములు ప్రచారం చేసేవాళ్ళు. ఉత్తమ కళాకారులకి ఆత్మవిశ్వాసమే తరగని పెన్నిధి. విమర్శలకి కుంగిపో రాదు. పొగడ్తలకి పొంగిపోరాదు. ఇవన్నీ కళాకారులమైన మాకు బాగా తెలుసు. అంచేత కువిమర్శలకి తొణకక, బెణకక మా బ్రాడీపేట మ్యూజిక్ బ్యాండ్ అప్రతిహతంగా ముందుకు దూసుకుపోయి అనేక ఆణిముత్యాల్ని రికార్డ్ చేసింది. అనాదిగా కళలకి, పరీక్షలకి చుక్కెదురు. అంచేత ఓ పరీక్షల సమయాన మా బ్యాండ్ చెట్టుకొకరు, పుట్టకొకరుగా అయిపోయి కనుమరుగైపోయింది. ఆ విధంగా తెలుగు కళాప్రపంచం తీరని నష్టానికి గురయ్యింది!

**చివరి మాట:** ఈ పోస్ట్ నా ప్రాణస్నేహితుడు సూర్యం కోసం రాశాను. **"సూర్యం! దిస్ ఈజ్ ఫర్ యూ."** సూర్యం అనబడే డాక్టర్ గంటి సూర్యప్రకాష్, స్నేహితులకి ప్రేమ గా 'సూర్యం'. గత ముప్పైయ్యేళ్ళుగా న్యూజెర్సీ పట్టణంలో మత్తు వైద్య నిపుణుడిగా

This Page is sponsored by Pediatric and Adolescent Care Associates

Pediatric and Adolescent Care Associates

Ravi S. Chennapragada, MD, FAAP

*Board Certified in Pediatrics*
*Experienced and individualized care*

Daytime, evening, or weekend appointments available

*On call 24 hours a day, 7 days week for emergencies*
*Free pre-natal consultation*
*Most insurance plans accepted*

Attending pediatrician at:

*Robert Wood Johnson University Hospital ▪ St. Peter's Medical Center*
*JFK Medical Center ▪ Somerset Medical Center*

▪ *Two convenient locations* ▪

*676 Route 202-206 North, Building 2*
*Bridgewater, New Jersey*
*(908) 927-1155*


*1667 Oak Tree Road*
*Edison, New Jersey*
*(908) 927-1155*

స్థిరపడ్డాడు. ఈరోజుకీ తన పాటలతో అమెరికావాసుల్ని అలరిస్తున్నాడు.) **చివరి మాటకి చివరి మాట** : ముందుమాట పట్టించుకోకుండా ఇక్కడదాకా చదువుకుంటూ వచ్చారా!అయినచో మీరు ఉత్తములు. మీకు ఆయురారోగ్యాలు, ధనకనక అష్టైశ్వర్యాలు సంప్రాప్తించుగాక! - శ్రీ శ్రీ శ్రీ రమణానంద మహర్షి.

(బ్లాగ్ : http://yaramana.blogspot.in/)

## తెలుగు సంఘాల తికమక

శ్యామలాదేవి దశిక, *North Brunswick, NJ*



ఏమండోయ్, తంటా తెలుగు సంఘం ఇంతకు ముందు ఎవ్వరూ చెయ్యని స్థాయిలో తెలుగు సభలు జరుపుతారట! వస్తారా అని మోహన్ రావు గారు ఫోన్ చేసారు వెళ్దామా?

ఏమిటీ మొన్ననేగా భారీగా బోలెడంత ఖర్చుపెట్టి చేసారు. ఇంతలోనే మళ్ళీ సభలేమిటీ అంటారా ?

అబ్బా ! మీతో ఇదే గొడవ ! ఆ సభలు చేసింది " పంటా " వాళ్ళు.. ఇప్పుడు చేయబోతున్నది " తంటా " వాళ్ళు. ఇద్దరికీ ఏమి సంబంధం లేదు. కాకపొతే వాళ్ళు ఏంచేసినా, వీళ్ళు అదే పని రెట్టింపు లెవెల్లో చేస్తుంటారు. పంటా వాళ్ళు పచ్చి చేపల పులుసు వడ్డిస్తే ... తంటా వాళ్ళు తమ్మ కయాల పులుసు పెట్టిస్తారు !

వంటా-గంటా వాళ్ళ తంతు కూడా ఇంచుమించు ఇదే లెవెల్ లో నడుస్తూ వుంటుంది. వంటా వాళ్ళు నాలుగేళ్ల కిందట నాన్ స్టాప్ ఎంట ర్టైన్మెంట్ ఇచ్చారని, గంటా వాళ్ళు " అదేం గొప్పా " అంటూ రెండు వేదికలు పక్కపక్కనే అమర్చి హోరెత్తించేసారు.పాపం వెళ్ళిన వాళ్ళు అటు బ్రేక్ డాన్సులు... ఇటు భరత నాట్యాలు చూడలేక చాలా బాధ పడ్డారుట ! మధ్యలో ఈ వంటా-గంటా ఎవరూ అంటారా ? అయ్యో రామ ! అమెరికాలో వుంటూ కూడా ఇంత అమాయకులేమిటండీ బాబూ ! "వంటా సంఘం" వాళ్ళు ఒరిజినల్సు. వాళ్ళమీద కోపంతో "గంట ఎప్పుడూ మీరే వా యించాలా... మాకూ వాయించడం వచ్చు" అంటూ అప్పటి కప్పుడు ఇరవైనాలుగు గంటల్లో " గంటా తెలుగు సంఘం

" అని ఓ సంఘం ఏర్పడింది కదండీ ? మర్చిపోయారా ? దానికి మొదట మీ మాధవరావే ప్రసిడెంటుగా వున్నాడు గుర్తులేదా ? ఏమైనా సరే మనం ఆ సభలకు వచ్చి తీరాలని పట్టుబట్టాడు. అప్పటికే మనం మొదటి సంఘం చేయబోయే సభలకు రిజిస్టర్ చేసుకుని వెళ్ళటానికి టిక్కెట్లు కూడా బుక్ చేసుకున్నాం. అవన్నీ కాన్సిల్ చేసి "గంటా" తెలుగు సభల కు రాలేదని ఆయనకు మనమీద గొంతు వరకు కోపం వచ్చి, అప్పటినుంచీ మనతో మాట్లాడ్డమే మానేశారు. అన్నేళ్ళ స్నేహాన్ని పుటుక్కున తెంచేసారు.

ఏమిటీ ? ఈ సంఘాలు ... ఈ పేర్లు ... అంతా అయోమయం గా వుందంటారా ?

అయోమయం అని నెమ్మదిగా అంటారేమిటి చచ్చిపోతుంటేను ! పదేళ్లనాడు తంటా సభల్లో " ఓల్డ్ స్టూడెంట్స్ గెట్ టు గెదర్ " అని మన గోపాలం గారు పాపం ఎంతో కష్టపడి ఆరెంజ్ చేస్తే అందరూ సరేనని, చివరకు ఒక్కళ్ళూ మొహం చూపించలేదుట . ఏమైందని విచారిస్తే అందరూ అదే టైములో జరుగుతున్న"వంటా" సభలకు వెళ్లారుట. ఈయన తంటా ... అంటే వాళ్ళు వంటా...అనుకుని అక్కడకు బుక్ చేసుకున్నారుట. గోపాలంగారి వైఫ్ సుజాత చెప్పి ఒకటే నవ్వడం ! ఈ సంగతి ఎవరి ముందైనా ఎత్తితే చాలు గోపాలం గారు అక్కడ్నించి చటుక్కున లేచి వెళ్ళి పోయేవారుట ! ఏదో మనలాంటి వాళ్ళం పేర్లు పొరపాటు పడటంలో పెద్ద ఆశ్చర్యం లేదు . కానీ పెద్దవాళ్ళు ... పేరున్న వాళ్ళు ఇలాంటి పొరపాట్లు చేస్తే సంఘాలకు అవమానం కాదు టండీ ? మొన్నటికి మొన్న తెలుగు సినిమా ఫీల్డ్ లో చక్రాన్ని తిప్పుతున్న ఓ మూవీ స్టార్ అట్టహాసంగా స్టేజీ మీదకు వచ్చి వంటావారు అమెరికాదేశం లో జరుపుతున్న ఈ తెలుగు సభలకు విచ్చేయడం నాకు గర్వకారణంగా వుందీ. వంటా సంస్థ ఇక్కడే కాదు ఆంధ్ర రాష్ట్రంలో కూడా ఎంతో పేరు తెచ్చుకున్న సంస్థ ... " అవటా అంటూ..." తంటా " వారి సభల్లో మాట్లాడాడుట. వెంటనే ఆడియన్స్ అందరూ ఒకటే గోల ... అరుపులు ... ఈలలుట ! కార్యకర్తల కి ఏంచెయ్యాలో తెలీక, వెంటనే సౌండ్ సిస్టం షటాఫ్ చేసారుట ! ఈ హీరో గారిని ఆహ్వానించటానికి వీళ్ళు నానా ఇబ్బందులు పడి ... పడి గాపులు కాసి ఆయన్ని కలిసి ... ఎలాగో ఒప్పించి ... డేట్లు ఖాయం చేసుకుని ... అత గాడు అలసి పోకుండా ఫస్ట్ క్లాస్ టిక్కెట్టు మీద ... ఈ దేశం తీసుకొచ్చి ... ఆయనకు ఇష్టమైన ఫైవ్ స్టార్ హోటల్ లో వుంచి ... ఆ పెద్ద మనిషికి కావా ల్సినవన్నీ ముందుతో సహా అన్నీ ముందుగానే సిద్ధం చేసి ... రాచమర్యాదలతో ... వేదిక మీదకు తీసుకొస్తే..... ఏ సంఘం వాళ్ళు ఆహ్వానించారో చూసుకోకుండా, తమ ప్రత్యర్ధి సంఘం పేరు చెప్పి ఢంకా వాయిస్తుంటే ఆ కార్యకర్తలకు ఒంట్లో నుంచి సెగలు పొగలు వచ్చాయంటే రావూ ! ఒళ్ళు మండిందంటే మండదూ! సరే ఆ వచ్చేవాళ్ళు ఇండియా నుంచి వూడిపడ్డ వాళ్ళు, తికమక పడ్డారంటే అర్ధం వుంది. ఆ సంఘాల్లో పనిచేసే వాళ్ళే పప్పులో కాలేస్తుంటే పరువేం కాను ? ప్రతి సంఘంలో దూరి ఎలాగో అలా పదవి చేపట్టే ఓ పెద్దమనిషి, ఈ మధ్య టీవీ ఛానల్ వాళ్లకు అదేపనిగా ఇంట ర్వ్యూలు ఇస్తూ సంఘం పేరు తప్పు చెప్పి తల వాచేటట్లు తిట్లు తిన్నాట్ట ! అక్షరాలూ అటుమార్చి ఇటుమార్చి కొత్త సంఘాలు ఎన్ని ఏర్పడినా , మనుషుల ఆలోచనలో మార్పు ఏమిలేదు. సభల పేరుతో లక్షల కొద్దీ డాలర్లు ఖర్చుపెడుతూ హంగామా జరపటమే ఆనవాయితీగా అయిపోతోంది. ఎవరికీ వాళ్ళు మేమే సేవ చేస్తున్నాం అని డప్పు వాయించుకోవడం రొటీన్ అయిపోయింది. " మన సంస్కృతి సంప్రదాయం అంతా వేదికమీద రాశి పోసి తెలుగుతనం వుట్టిపడేలా సభలు జరపబోతున్నాం " అంటూ జనాలకు ముందు బిల్డప్ ఇచ్చేయడం అలవాటైపోయింది. మొదట్లో ఇలాంటి సభలకు వివిధ రంగాల్లో పేరు తెచ్చుకుని, ఉన్నతస్థాయిలో వున్నవారిని ఒక్కొక్కరిని పిలిచేవారు. ఇప్పుడు అలా పదిరకాల వాళ్ళను విడివిడిగా పిలవాల్సిన పనీ లేదు. అలాంటి వారిని సెలక్ట్ చేసుకోడానికి అట్టే శ్రమా పడక్కర్లేదు. టాలీవుడ్ ని పిలిస్తే అన్ని రంగాల వాళ్ళను పిలిచినట్లే ! టాలీవుడ్ వస్తే తెలుగుతనం వచ్చేసినట్లే ! ఓ పండితు డైనా ... కవి అయినా ... రచయితలైనా ... నాట్యకారులైనా ... సంగీత విద్వాంసులైనా ... రాజకీయ (వి) నాయకులైనా ... సంఘ సేవకులైనా ... ఇంకెవరయినా అందరూ సినిమా పరిశ్రమకు సంబంధించిచన వాళ్ళే . ఈ మధ్య కాలంలో సినిమాలే మన సంస్కృతే ... మన సంస్కృతే సినిమాలు అన్న భావన బాగా నాటుకుపోయింది. అందుకే అమెరికా తెలుగు సంఘాలు పోటీలు పడుతూ, సినిమా వాళ్ళను కుప్పతెప్పలుగా తెప్పిస్తున్నారు. నిజమైన ప్రతిభ వాళ్ళలో వున్నా లేకపోయినా, వాళ్ళు ఇక్కడికి రాక ముందు,


For the if in life®
Employee Benefit Plans
Executive Benefit Plans
Pension & Profit Sharing Plans
401(k), 403(b), SEP, 412(i) Plans
Health Insurance
Business Buy Sell Insurance
Commercial Insurance
Life Insurance
Long-Term Care Insurance
Disability Income Insurance
IRA, Roth IRA & Annuities
Retirement Planning
Estate Conservation Strategies
Auto and Home Insurance
MetLife®
One Blue Hill Plaza, 2nd Floor
P.O Box 1666, Pearl River, NY 10965
www.joseph.metlife.com
Tel. : 845-620-3115
Cell. : 845-323-3666
Get a Quote FREE
George Joseph
Financial Services Representative
Investment Adviser Representative
e-mail: gjoseph@metlife.com
CA Lic.# OE85378
Metropolitan Life Insurance Company(MLIC), New York, NY 10036.
Some health insurance products offered by unaffiliated insurers through the Enterprise General Insurance Agency Inc.(EGA), 300 Davidson Avenue Somerset, NJ 08873-4175.
Securities and investment advisory services offered by MetLife Securities, Inc. (MSI) (member FINRA/SIPC), and a registered investment advisor. Auto and Home Insurance offered by Metropolitan Property and Casualty Ins. Co. (Met P&C®) and affiliates, Warwick, RI. MLIC, the EGA, MSI and Met P&C® are MetLife companies.
L1210150024[exp0112][AZ,CA,CT,FL,GA,MA,MD,NC,NJ,NY,OK,PA,TX,VA]

వచ్చిన తర్వాత ఎన్ని డిమాండ్లు చేసినా... ఇవ్వాల్సిన ప్రోగ్రాం ఇవ్వక పోయినా... ఒకవేళ ఇచ్చింది తుస్సుమనిపించినా కూడా .....వాళ్ళ అడుగులకు మడుగు లొత్తుతూ... వాళ్ళను అందలమెక్కిస్తూ... ఆహా ఓహో అనుకుంటూ.... వాళ్ళే కావా లనుకునే స్థితికి దిగాజారాం. పొరపాటున ఆ గుంపు మధ్యలో ఓ పండితుడు వున్నా పట్టించుకోరు. ముందు గొప్పగా ఫలానా వారి కార్య క్రమం అని వేసి, ఆ సమయానికి వాళ్ళ ఇష్టం వచ్చినట్లు టైములు మార్చేసి పేరుకు ప్రోగ్రాం అయిందనిపిస్తారు.

ఏమిటీ నేను మరీ విడ్డూరంగా మాట్లాడుతున్నానా ?

నేనేమి విడ్డురంగా మాట్లాడటం లేదు. కిందటి ఏడాది జరిగిన సభల్లో నారాయణశర్మ గారు పోతన భాగవతం లో కొన్ని ఘట్టాలు తీసుకుని ఎంత బాగా చెప్పారో. కానీ ఏం లాభం? అంత మంచి కార్యక్రమాన్ని మధ్యలోనే ఆపేయిన్చే సారు. ఎవరో మొదటి సినిమాతోనే బాక్స్ బద్ద లు చేసాట్ట ! అతని ఫాన్స్ కి ఆ హాల్ కావాలని అప్పటికప్పుడు ఖాళీ చేయించారు. అప్పుడు నేను అక్కడే వున్నాను తెలుసా ? ఆ తరువాత మెడిటేషన్ సెమినార్ కి వెళ్దామని నేను సరస్వతి గారు బయలుదేరాం. పాపం ఆవిడ ఈ క్లాసుల కోసం ఎప్పటినుంచో ఎదురుచూస్తున్నారు. ఇద్దరం మ్యాపు చూసుకుంటూ కష్టపడి ఈ మూలనుంచి ఆమూలకు మెడిటేషన్ హాలుకు వెళ్ళాం. తీరా చూస్తే అక్కడ పెద్ద హంగామా తో ఏదో ఫాషన్ షోకి రడీ అవుతున్నారు. ఇదేమిటి అంటే ... ఆ షో కి జడ్జ్ గా వచ్చిన ఆవిడకు ముందు ఎలాట్ చేసిన చోటు నచ్చలేదుట, అందుకని ఇక్కడకు మార్చారుట. మెడిటేషన్ క్లాస్ ని వేరే ఓ చిన్న రూముకి మార్చి అక్కడ కానిచ్చేయమన్నారు . ఎంతో ఆసక్తితో వచ్చిన వాళ్ళందర్నీ ఆ కాస్త చోటులో మెరప కాయల్ని బస్తాల్లోకి కుక్కినట్లు కుక్కి " సిట్ కంఫర్టబుల్లీ ... రిలాక్స్ ... ఎంజాయ్ ది బ్యూటిఫుల్ ఎక్స్పీరియన్స్ ..." అని అంటుంటే నాకు నవ్వాలో ఏడవాలో తెలీలేదు! లోకల్ గా వున్న మన తెలుగు సంఘాలు కూడా ఏమి తక్కువ తినలేదు. ఏళ్ళ కిందట ఈ దేశానికి వచ్చిన తెలుగు వాళ్ళు మన భాషనూ సంస్కృతిని పదిల పరుచు కోటానికి ... ఇక్కడ పుట్టి పెరిగే మన పిల్లలకు మన సంస్కృతిని అందించే ప్రయత్నం లో భాగంగా ఈ సంస్థలు ఏర్పడ్డా యి. అటువంటి సంస్థలు కూడా ఈ రోజు సినిమా పరిశ్రమ కే పెద్దపీట వేస్తున్నాయి. సంవత్సరం పొడుగునా జరుపుకునే పండగ ల కార్యక్రమాలకు కూడా టాలీవుడ్ తళుకుబెళుకులు కావాల్సివ స్తోంది. ఇక్కడ వున్న ఎంతోమంది మన కళాకారుల్ని.... ఆ కళాకా రుల్ని తీర్చిదిద్దుతున్న ప్రతిభా వంతు ల్ని ... ముఖ్య సమయాల్లో పక్కకు నెట్టేస్తూ ... సినిమా రంగానికి సలాములు కొడుతున్నాయి. సినిమా హంగామాతో కూడిన కార్యక్రమాల్ని ఆర్భాటంగా ఎడ్వ టైజ్ చేసుకుంటూ చివరలో "**మరియూ లోకల్ టాలెంట్**" అని చూసిన ప్పుడు విన్నప్పుడు మనం ఎటు పోతున్నామా అని అనిపిస్తుంది. అందుకే ఈ సభలు గురించి విన్నప్పుడు ముందు ఉత్సాహంగా అనిపించినా వెళ్ళివచ్చింతర్వాత మాత్రం, ఎందుకు వెళ్ళాంరా బా బూ అనిపిస్తుంది ! ఇంతకూ రేపు జరగ బోయే సభలు ఏ సంఘం వాళ్ళవి అంటారా ?సరే ఈ కబుర్లలో పడి ఇప్పుడు నేను మర్చిపోయానే ... ఎవర బ్బా? వంటా? ... పంటా...... ? తంటా.

## తలుపుల రసీదు

కలశపూడి శ్రీనివాసరావు, న్యూయార్క్

బొబ్బిలిలో యూనివర్సిటీ పెట్టే విషయంలో పెద్దగొడవ జరిగింది. గొడవ బొబ్బిలి వాళ్ళకి విజయనగరం వాళ్ళకి మధ్య కాదు. బొబ్బి ల్లో ఉన్న బొబ్బిలి వాళ్ళ మధ్యే. యూనివర్సిటీ పేరు పెట్టడంలో పే చి వచ్చింది. కొందరు వీరబొబ్బిలి యూనివర్సిటి అనాలని, కొందరు "కాదహే.... రెండొందల ఏటైమంది ఇక్కడ మిగలకుండా చచ్చిపోతే ఈరత్వం ఏడంటుంది? ఉప్పుడు మనం అంతా కేవిస్ కాబట్టి వి బిల్ కాదు కెవిబిల్ యూనివర్సిటి అని పేరు పెట్టాలి" అని. ఇదీ గొడవ. కేవి అని పెడితే కులం తీసుకొచ్చినట్లవుతుందని కొందరు వాదించారు. యూనివర్సిటీ అత్యున్నత అధికారులను కులపతి, ఉపకులపతి అని అంటారు కదా అని వెంటనే మరొకరన్నారు. కులపతి అంటే ఛాన్సలర్, వైస్ ఛాన్సలర్ అని బోధపరిచి ఎలాగో ఒకలాగా అందరిని ఒక కొలిక్కి తీసుకొచ్చాను.

బోస్టన్ యూనివర్సిటిని బియు అంటారు. బ్రౌన్ యూనివర్సిటి ఉంది. బర్మింగ్ హమ్ యూనివర్సిటీ ఉంది. ఇలా చాలా బితో మొదలయ్యే యూనివర్సిటీలు ఉన్నాయి. మనం

కూడా బొబ్బిలి యూనివర్సిటి అని పేరు పెడితే బియు ఆఫ్ ఇండియా అంటారు. వాళ్ళంతా మనతో కలిసి బొబ్బిలి యూనివర్సిటీని అభివృద్ధి చేస్తారు అని రాత్రి పగలు కష్టపడి అందరిని బొబ్బిలి యూనివర్సిటీ అన్న పేరుకు ఒప్పించాను.

అందరిని ఒప్పించేను కాబట్టి వీళ్ళతో కలిసి పనిచేసి యూనివర్సిటిని నిలిపి నాలుగు డిగ్రీలు ఇచ్చి పదిమందికీ పనికి వచ్చేలా ఓ రూపకల్పన చెయ్యమన్నారు. దేశంలో వేల వందల యూనివర్సిటీలు కావాలని అందరూ అంటున్నారు. కాని వాటిని నడపడానికి, పాఠాలు చెప్పడానికి, మంచి రిసెర్చి చెయ్యడానికి కావల్సినంత మంది మనుషులు లేరు. ఇంజినీరింగ్ కాలేజీలకే దిక్కు లేకుండాపోతున్నాది మరి యూనివర్సిటీ అంటే మాటలా. మీరు ఇక్కడ ఉండి ముఖ్యమైన వాళ్ళని ఉద్యోగాల్లోకి తీసుకొని అప్పుడు కాని మీరు వెళ్ళండి అన్నారు.

బొబ్బిలి యూనివర్సిటి నడపడానికి అర్హులైన వాళ్ళు అన్ని రకాల ఉద్యోగాలకి కావలెను అని ప్రపంచవ్యాప్తంగా ఇంటర్ నెట్ ప్రకటన ఒకటి ఇచ్చాం. వచ్చినవాళ్ళకి ఇవాళ ఇంటర్వ్యూలు చేస్తున్నాం. ఇప్పటికే ఓ ఇరవై మందిని ఎడ్మినిస్ట్రేషన్ లో ఒక ముఖ్యమైన ఉద్యోగానికి ఇంటర్వ్యూ చేసాం. దేశదేశాల నుండి వచ్చిన తెలుగువాళ్ళున్నారు. ఇంకా మరో పది మందిని ఇంటర్వ్యూచెయ్యాలి. ఒక్క పదినిముషాల విరామం తరువాత మొదలుపెడ్తాం అని అనుకొన్నాం.

నేను ఎలక్ట్రానిక్ పేపరు రెండు చేతుల మధ్య పట్టుకొని చదువుతున్నాను. ఈ 'ఈ-పేపరు' పూర్వం అచ్చం పేపరు చదివినట్లే విప్పి రెండు చేతులతో పట్టుకొని చదువుకోవచ్చు. పూర్వం లేప్‌టాప్ లాంటి స్క్రీన్ లో చక్కగా అన్ని రంగులు అచ్చం కాగితం మీద కనిపించినట్లు కనిపిస్తాయి. సేటిలైట్ ద్వారా వచ్చే సంకేతాలతో మొత్తం పేపరంతా చదవచ్చు. ఈ పరికరంలో ఏ పేపర్ కావాలంటే ఆ పేపరు, ఇంగ్లీషు, తెలుగు ఏభాష కావాలంటే ఆ భాషలో చదవచ్చు. తెలుగు పేపరుని ఇంగ్లీషులో, లేమాండ్ అన్న ఫ్రెంచి పేపరుని తెలుగులో చదవచ్చు. అంతా గూగుల్ టెక్నాలజీ మహిమ.

సరిగ్గా అలాంటపుడు 'మే ఐ కమిన్… నేను రావచ్చా?' అని రెండు భాషలలో అంటూ పొడపైన ఒక అభ్యర్థి లోపలికి వచ్చాడు. అంటే విరామ సమయం అయిపోయిందన్నమాట అని అనుకొన్నాను, ఈపేపర్ ని చుట్టి జేబులో పెన్నులా పెట్టుకొంటూ! అతన్ని ఎక్కడో చూసాను సుమా అని అనుకొన్నాను. అచ్చం మా కనకప్రసాద్ లాంటి మొహం. కళ్ళద్దాలు కూడా అలాగే అనిపించాయి. వయస్సు 55 దాటి ఉంటుంది. ఈ రోజుల్లో కుర్రాళ్ళు ఎవరూ కళ్ళద్దాలు పెట్టుకోవడం లేదు. కళ్ళకి కావలసిన సర్జరీలు చేయించేసుకొంటున్నారు. ఇదుగో ఇలా ఏభైలు దాటిన వాళ్ళే అల వాటు కొద్ది కళ్ళజోళ్ళు పెట్టుకొంటున్నారు.

"మీపేరు" అని అడిగాను.

"తలుపుల రసీదు" అన్నాడు తెలుగు కొత్తగా నేర్చుకున్నవాడిలా. "తలుపుల ఇంటిపేరు అయ్యుండాలి, రైట్!" అన్నాను నవ్వుతూ. "అవునండి. మాదికూడా బొబ్బిలే" అదో క్వాలిఫికేషన్ లా అన్నాడు.

"కాని ఈ రసీదు అన్న పేరే ఆశ్చర్యంగా…" "నా అసలు పేరు రషీద్ అండీ. చాలామంది సరిగ్గా పిలవలేక చివరికి రసీద్, రసీదు అయిపోయిందండి" అన్నాడు కొద్దిగా సిగ్గుపడుతూ.

"సరే. మీరేం చదువుకొన్నారు…" అని బటన్ నొక్కి నా అరచేతిలో ఉన్న గూగుల్ ఆర్గనైజర్లో అతని పేరుతో ఉన్న బయోడేటాని వెతుక్కోవలసి వచ్చింది. ఎక్కడా డిగ్రీ కనిపించలేదు. మిస్సయ్యేనేమోనని మరొకసారి చూసాను. లేదు. మీకు ఏ డిగ్రీ లేదా? అన్నాను ఆశ్చర్యంగా.

"లేదండి…" అన్నాడు వినయంగా "మరి ఇంటర్వ్యూలోకి ఎవరు రానిచ్చేరు" అని గట్టిగా అరిచాడు ఇంటర్వ్యూ చేసే మరో కమిటి సభ్యుడు.

"నన్ను పిలవలేదండి. కానీ ఉద్యోగం తప్పక ఇస్తారన్న ఆశతో నా అంతట నేనే లోపలికి తలుపు తోసుకొచ్చానండి" అని ఓ క్షణం ఆగి "క్షమించండి" అన్నాడు.

"క్షమించేం. వెళ్ళండి. పెద్ద పెద్ద క్వాలిఫికేషన్లతో ఎంతోమంది బయట వెయిట్ చేస్తున్నారు" అన్నాను చిరాగ్గా.

"నా బేక్ గ్రౌండ్…" అంటున్న అతని మాట మధ్యలోనే కట్ చేస్తూ "రిజర్వేషన్లంటే లాభం లేదండి. రిజర్వేషన్లు పోయి చాలా ఏళ్ళు అయ్యింది. మీరు ముస్లిం అయినా మరేదయినా నో యూజ్" అన్నాను వెళ్ళమని చెయ్యి చూపిస్తూ.

"నా ఎక్స్పీరియన్స్…"

"ఏంటి మీ ఎక్స్పీరియన్స్..." ఒక కమిటీ సభ్యుడు మర్యాదగా అడిగాడు.

"అమెరికాలో..."

"అమెరికాలో ఎక్స్పీరియన్స్ ఎవడికి కావాలండి..." అన్నాడు ఇంకో కమిటీ మెంబరు.

"అమెరికాలో నేను ఒక పెద్ద సంస్థ నడిపానండి." అన్నాడు ఒక పెద్ద ఫైల్ తీసి టేబుల్ మీద పెడుతూ.

"ఆ సంస్థ ఏం చేసేది."

"కంప్యూటర్ల ఆపరేషన్ సిస్టమ్స్, ప్రోగ్రామ్ లు..."

"సరే మరి అవన్ని మీరు మాకు పంపారా?"

"పంపానండి"

"మరి మా గూగుల్ ఫోన్ ఆర్గనైజర్ డేటాబేస్ లో లేవే!" అన్నాం అందరం గబగబ మరోసారి వెతికి.

"బహుశా ఫార్మాట్ ప్రాబ్లమ్ అయింటుందండి... నేను మైక్రోసాఫ్ట్ ఆఫీస్ 2010లో పంపానండి."

"అలా చెప్పండి గూగుల్ డాక్స్ లోనే గత పదేళ్ళుగా ప్రపంచం ఉంటే మీరు ఇంకా ఎప్పుడో పాత మైక్రోసాఫ్ట్ పట్టుకు వేలాడితే ఎలా?" అతను చెప్తున్న ప్రతి మాటని నేను గూగుల్ 'బ్రెయిన్' లోకి పంపుతున్నాను. కంప్యూటర్లు పోయి లేప్‌టాప్‌లు, లేప్‌టాప్‌లు పోయి గూగుల్ బ్రెయిన్‌లు వచ్చేసాయి. నానో టెక్నాలజీ, బయోమెటీరియల్ సైన్సులు బాగా డెవలప్ అయి టెరాబైట్ కంప్యూటర్లు చిన్న క్రెడిట్ కార్డు సైజుకి దిగిపోయాయి. దాన్ని కూడా అతి పల్చగా తయారు చేస్తున్నారు. దాన్ని విడిగా పట్టుకొని తిరగడం కష్టం కాబట్టి కావాలనుకొన్న కొంతమంది తల పై భాగంలో ఓ చిన్న సర్జరీతో అమరుస్తారు. దానిని మనుషులు ఆలోచనతో నడుపుతారు. ఆలోచనల తీరు, జోరు, ఆ గూగుల్ బ్రెయిన్ కనిపెట్టి అడిగిన వివరాలను అందిస్తుంది. దానికి కావలసిన విషయాల కొన్ని దానిలో పొందు పరిచినా అపారమైన విజ్ఞానాన్ని, విశేషాలని, వివరాలని సేటిలైట్ ద్వారా నానో సెకన్ల లో తీసుకొంటుంది. మౌఖికం పోయి తాళపత్రాలు, తాళపత్రాలు పోయి అచ్చుపుస్తకాలు, అచ్చుపుస్తకాలు పోయి కంప్యూటర్లు, కంప్యూటర్లు పోయి గూగుల్ బ్రెయిన్ వచ్చేసింది.

సాధారణంగా మాలాంటి వాళ్ళంతా గూగుల్ బ్రెయిన్ తో పని చేస్తున్నాం చాలా మట్టుకి. అప్పుడప్పుడు మాత్రమే స్వంత బ్రెయిన్ వాడేది. అది కూడా ఏదో అమ్మాయితో, ప్రేమగా కబుర్లు చెప్పడానికి మాత్రమే. అనుభూతులు ఇంకా గూగుల్ బ్రెయిన్ పరిధిలోకి రాలేదు. అనుభవాలని మాత్రం దాస్తున్నది.

మిగిలిన కమిటీ సభ్యులు అతనిని రకరకాల ప్రశ్నలు అడుగుతున్నారు. అతను తాపీగా సమాధానాలు చెప్తున్నారు. నేను కళ్ళు మూసుకొని అతని సమాధానాలని నా గూగుల్ బ్రెయిన్ లోకి పంపుతున్నాను. గూగుల్ బ్రెయిన్‌ని ఈ సమాధానాలని అన్నింటి శోధించి అతని గురించిన అసలు వివరాలని ఇమ్మని ఆజ్ఞ ఇచ్చాను. అది ఇచ్చిన సమాధానం విని ఆశ్చర్యంతో లేచి నిలుచున్నాను. నోటమాట రాలేదు. ఏమైయిందో తెలియక నాతో పాటే అందరూ నిలుచున్నారు. నేను కొద్దిసేపటికి తేరుకొని...

"మీరు బిల్ గేట్సా?" అన్నాను ఒక్కొక్క అక్షరం వత్తి పలుకుతూ."అవును. చిన్నప్పుడే అమెరికా వెళ్ళిపోయాను మా కుటుంబంతో. అసలు పేరు మీద మమకారంతో తలుపుల రసీదు పేరుని బిల్ గేట్స్ గా మార్చుకొన్నాను", అన్నాడు చిర్నవ్వుతో!

(అక్షరాలతో ఆటలాడుకోవడం అలవాటున్న అప్పారావుకి అభిమానంతో)







## రావూరి రచనా శిల్పం

*డాక్టర్. తన్నీ రు కళ్యాణ్ కుమార్, తెనాలి (ఇండియా)*

రెండు పుష్కరాల తరువాత తెలుగు తల్లి జ్ఞానపీఠంతో పులకరించింది. ఇది ఒక రకంగా ఆంధ్ర సాహిత్యానికి పుష్కరోత్సవం .1970లో కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ రామాయణ కల్పవృక్షంతో జ్ఞాన పీఠాన్ని సాధించి మన భాషకు జాతీయ గౌరవం కలిగిస్తే అనంతరం 19 సంవత్సరాలకు డాక్టర్ సి. నారాయణరెడ్డి విశ్వంభరతో 1989వ సంవత్సరంలో ఆ గౌరవాన్ని దక్కించారు. 24 సంవత్సరాల తదుపరి మళ్లీ ఇప్పుడు 'అక్షర ఋషి' రావూరి భారద్వజ పాకుడురాళ్ల నవల ద్వారా జ్ఞానపీఠం దక్కించి తెలుగు భారతికి మంగళ హారతులెత్తారు. 2013 సంవత్సరాన్ని తెలుగు భాషా సంస్కృతీ సంవత్సరంగా జరుపుకొంటున్న నేపథ్యంలో ఈ అరుదైన గౌరవం దక్కటం సాహిత్యాభిమానులను పులకితులను చేసింది.

కవి, కథాసాహిత్య స్రష్ట, సుప్రసిద్ధ నవలాకారుడు, నాటక కర్త, వ్యాస రచయిత, బాల సాహిత్యకారుడు, విజ్ఞానశాస్త్ర రచయిత, అనువాదకుడు, రేడియో ప్రయోక్త, వినూత్న సాహితీ ప్రక్రియ నిర్మాత, తత్వవేత్త, మానవతామూర్తి, ఈ శతాబ్ది గొప్ప రచయిత – డాక్టర్ రావూరి భరద్వాజ గారు. స్పష్టమైన అవగాహన, ఖచ్చితమైన అంచనా, లక్ష్య శుద్ధి, అకుంఠితమైన దీక్ష, పట్టుదల, నిరంతర పఠన – రచనా వ్యాసంగం, ఓర్పు – నేర్పు ఆయన ఆయుధాలు. భరద్వాజగారి రచనలు మన స్సులను కదిలించి, గుండెలను జ్వలింప చేసి, లోకంలోని కుళ్ళును వెలికితీసి సమాజానికి మార్గనిర్దేశం చేస్తాయి. సమాజంలోని పీడితుల, అట్టడుగు వర్గాల ఆకలి కేకలు, ఆక్రందనలు, పతితుల – బాధా సర్పదష్టుల కన్నీటి గాథాలు భరద్వాజ గారి కలం నుండి జాలువారాయి.

కథ, నవల, నాటకం, బాల సాహిత్యం, స్మృతి సాహిత్యం, జీవిత చరిత్ర, విజ్ఞానశాస్త్ర రచన ... ఇలా అనేక ప్రక్రియలలో భరద్వాజ గారు వాసిలోను, రాసిలోను ఉత్తమ రచనలు చేశారు. దాదాపు 500 కథలు, 43 కథా సంపుటాలు, 19 నవలలు, 7 నవలికలు, 7 వ్యాస సంపుటాలు, 33 వైజ్ఞానిక వ్యాసాలు, అనేక


# Simhadri M Gupta MD

## Board Certified in Neurology since 1998

**Trained at Mt Sinai Hospital, NY city**
**Subspecialty Neuromuscular disease**

Office Locations

2 Lincoln Highway, Suite 302
Edison, NJ 08820

81 Veronica Avenue, suite 201
Somerset, NJ

Telephone: 732-548-1770; 732-548-1778 Fax 732 548-1772

Languages: English, Telugu, Gujarati, Hindi, Kannada and other translations

THIS PAGE IS SPONSORED BY VENKAIAH DAMA

**VENKAIAH DAMA MS PE. CLU. ChFC**

143-02 45. AVE. FLUSHING, NY 11355
PHONE: (718) 886 4077 FAX: (718) 886 7007
PHONE®: (718) 762 7173 E-mail: venkaiah.dama@nmfn.com

**(In Financial Services since 1976)**

**TAX SAVINGS and/or DEFERRALS**



JOINT COMPLIFE INSURANCES
529 COLLEGE SAVINGS PLAN
FIXED & VARIABLE ANNUITIES
IRAS: REGULAR, ROTH, SEP, SIMPLE & NON-QUALIFIED
KEOGH & CORPORATE PENSION PLANS
REQUIRED MINIMUM DISTRIBUTIONS
FOUR WAYS TO REDUCE CAPTIAL GAIN TAXES

జీవిత చరిత్రలు మొత్తం 172 గ్రంథాలు వెలయించారు. ఇవి గాక అముద్రిత రచనలు అనేకం వున్నాయి.స్మృతి సాహిత్యంలో ఈ శతాబ్ది గొప్ప రచయిత ఈయన. రావూరి గారి స్మృతి కావ్యాలను పరిశీలిస్తే సంభాషణ శైలి, వర్ణనా శైలి, కథాకథన వ్యాఖ్యాన శైలి మనకు గోచరిస్తాయి. సామాన్యులకు సహితం అర్థమయ్యే సరళమైనభాషలో పాఠకులతో సూటిగా మాట్లాడుతున్నట్లుంటాయి.

"కొందరు గొప్ప వాళ్ళుగా పుడతారు. కొందరికి గొప్పతనం ఆపాదింపబడుతుంది. మరి కొందరు గొప్పతనాన్ని సాధిస్తారు." అంటారు షేక్ స్పియర్. భరద్వాజ గారు ఈ మూడో కోవకు చెందిన వ్యక్తి. ఆత్మ గౌరవం, ఆత్మ విశ్వాసం, నీతి, నిజాయితీ, నిబద్ధత కలిగిన రచయిత భరద్వాజ గారు. తాను నమ్మిన సిద్ధాంతాన్ని, ఆశయాన్ని మనసా వాచా కర్మణా ఆచరించి నిర్భయంగా లోకానికి ఎలుగెత్తి చాటారు. అన్ని దేశాలకు, అన్ని కాలాలకు, అన్ని పరిస్థితులకు సంబంధించిన మంచి రచనలు చేసారు.

ఒక కుగ్రామంలో మామూలు మధ్య తరగతి కుటుంబంలో పుట్టి, బాల్యంలోనే బ్రతుకు బరువు నెత్తుకుని, అక్షర ప్రపంచంలో కాలుమోపి, అక్షయ సాహిత్య నిధులను విశ్వ మానవాళికి అందించిన అక్షర భాగీరధుడు భరద్వాజ గారు."దారిద్రం చాలా మందికి పిరికి పాలు పోస్తుంది. నాకూ పోసింది. కానీ ఆ పాలు తాగి నేను రాటు తేలాను. నా చిన్నతనంలో అన్ని బాధలు, కష్టాలు, అవమానాలు, ఈసడింపులు అనుభవించకపోతే, నేనసలు రచయితనయి ఉండేవాడినీ కాదు." అని అంటారు భరద్వాజ గారు.

భరద్వాజగారి రచనలలో వస్తువుకు – శిల్పానికి సమాన ప్రాధాన్యత వుంటుంది. స్వీకరించిన వస్తువు అల్పమైనా, అనల్పమైనా దానిని వర్ణించి వ్యాఖ్యానించి చెప్పే విధానంలో ప్రతి రచనలోనూ ఒక నవ్యతను, ఒక నూతన దృక్కోణాన్ని భరద్వాజ గారు ఆవిష్కరిస్తారు. " చిన్న చీమ లగాయతు, చిరంతనానంద స్వామి దాకా అందరూ నాకు గురువులే" నని వినమ్రంగా చెప్పడం ఒక్క భరద్వాజ గారికే చెల్లింది. భరద్వాజ గారి రచన భాష తేనెలొలికే తీయని వాడుక భాష.. ప్రతి వాక్యం ధాటిగా, సూటిగా పాటకుల గుండెలను తాకుతుంది. వివరణాత్మకంగా, విశ్లేషణాత్మకంగా ఆలోచనలను రేకెత్తించే విధంగా విషయవివేచన చేసి, ఎదుటి వారికి తెలియజేప్పాలనే తపన ఆయన రచనలలో ద్యోతకమవుతుంది.

భరద్వాజ గారి శైలి సూటిగా ఉండి స్పష్టత, సరళత, వాస్తవికత అనే మూడు ప్రధాన గుణాలతో రసస్ఫూర్తిని కలిగిస్తుంది. సమకాలీన సమాజంలోని ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక పరిస్థితులు ఆయన రచనలలో ప్రతిబింబిస్తాయి. కథ, నవల, నాటకం వంటి అనేక ప్రక్రియలలో ఎన్నో వినూత్న ప్రయోగాలు చేసి, ఆయన తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశారు. భరద్వాజ గారి వాక్యాలు కొన్ని పచ్చిగానూ, ఇంకొన్ని వెచ్చగానూ వుంటాయి. అవి తరచు ఆకలి, దరిద్రం వాసనలు వేస్తాయి. అవి ఎల్లప్పుడు గుండె లోపలికి, లోతులకు చొచ్చుకుపోతాయి.రావూరి రాసిన వాక్యాల – పదాల – అక్షరాల – శబ్దాలలో ఆయన అత్మావిష్కరణ కన్పిస్తుంది. రావూరి తన రచనలలో వాడిన పలుకులు – పలుకుబళ్ళు – సామెతలు – జాతీయాలు విడిగా ఎత్తి చూపదగినవి.

భరద్వాజ గారి జీవితం – సాహిత్యం వేరువేరుగా లేవు. ఆ రెండు ఎంతో దగ్గరగా పెనవేసుకుపోయాయి. రచయతల ఆలోచనలు, భావాలు ఒక తరానికి ముందుండాలి. ఇంకో కొత్త తరం ఆలోచనలను – ఆకాంక్షలను మరో శతాబ్దంలో జరిగే పరిణామాలను అంచనా వేయడమే గాక, ప్రవచించే శక్తి అతి కొద్ది మంది రచయితలకే వుంటుంది. అలా కాలానికి ముందున్న విశిష్ట రచయిత భరద్వాజ గారు. గతాన్ని గతంలా గాక వర్తమానానికి జోడించి చెప్పిన మహా రచయిత ఆయన. భరద్వాజ రచనల్లో ప్రజల దైనందిక జీవిత ఘట్టాలు ద్యోతకమవుతూ –"ఆ అక్షరాలు , ఆ పదాలు, ఆ వాఖ్యాలు నా కోసం రాసినవే. నా జీవితానుభావంలోనివే" అన్న అనుభూతిని పాటకులలో కలిగిస్తాయి.

ప్రకృతిని ఆరాధించే భరద్వాజలో ఒక కృష్ణశాస్త్రి; అన్నార్తులను కోసం ఆవేదన చెంది, దారిద్ర్యాన్ని దర్శింపజేయడంలో ఆయనలో ఒక జాషువా – ఒక గోర్కీ మనకు గోచరమవుతారు. బాల్జాక్, ఆంటన్ చెకోవ్, వాషింగ్టన్ ల రచనలతో సరితూగగల గొప్ప గొప్ప రచనలందిచారు మన భరద్వాజ గారు. భరద్వాజ గారి రచనలలో ఆయన ఆశలు – ఆశయాలు – ఆలోచనలు – ఆకాంక్షలు – అనుభవాలు – అనుభూతులు – అన్వేషణలు – నిరీక్షణలు స్మృతి సాగరంలో మొలకెత్తిన కెరటాలై, మబ్బుల మీద ఆరబోసుకున్న పగడాలై ఎదుట నిలిచి మనల్ని పలకరిస్తాయి. ప్రకృతిలోని అందాలను ఎందరెందరో కవులు – రచయితలు రకరకాలుగా వర్ణించారు. ఐతే భరద్వాజ గారి


ARE YOU OR YOUR FAMILY MEMBERS SUFFERING FROM SEIZURES OR FITS?
HAVE YOU BEEN DIAGNOSED WITH EPILEPSY?
I CAN HELP.

**GAUTAMI K. RAO, MD**

**MEDICAL DIRECTOR, COMPREHENSIVE EPILEPSY UNIT**
**ASSISTANT PROFESSOR OF EPILEPSY**
**BOARD CERTIFIED NEUROLOGY**
**JFK NEUROSCIENCES INSTITUTE**
**EDISON, NJ 08818**
**732-321-7010**

**APPOINTMENTS AVAILABLE IMMEDIATELY. CALL TODAY!**

We offer comprehensive epilepsy evaluations, at our LEVEL 4 epilepsy center, including state of the art neuroimaging, neuropsychological evaluations and epilepsy surgery.

HELP US TO HELP YOU CHANGE YOUR LIFE FOR THE BETTER
**LANGUAGES: TELEGU, HINDI, FRENCH, ENGLISH**

వర్ణనలలో ప్రతిసారీ ఒక నవ్యత కనిపిస్తుంది.

కదిలేది, కదిలించేది, పెనునిద్దర వదిలించేది కవిత్వమంటారు శ్రీశ్రీ. హృదయాలను కరిగించి ఆలోచిపజేసే రచనలు భరద్వాజ గారివి. మాటలను ఈటేల్లా, శులాల్లా మలచగల శక్తి శ్రీశ్రీకి ఉంటే, ప్రతి హృదయ స్పందనను ప్రతిబింబించే అక్షర చిత్రాలను ఆపూర్వంగా అందించే శక్తి భరద్వాజ గారికి వుంది. ఆయన దృష్టి ఈ లోకంలో స్త్రీ వంటి నిజమైన కర్మయోగి మరొకరు లేరు. సమాజంలో జరుగుతున్న స్త్రీ దోపిడీని భరద్వాజ గారు తమ రచనలలో నిష్కర్షగా విమర్శించారు.

జీవన గమనంలోనూ, జీవన సమరంలోనూ అన్నం కోసం – అమ్మ కోసం – ఈశ్వరుని కోసం ఆర్తనాదాలతో అన్వేషిస్తున్న అశేష ప్రజానీకం గుండె చప్పుళ్ళు రావూరి రచనల్లో దర్శనమిస్తాయి. ప్రేమ, ఆరాధన, అనురాగం, అభిమానం, మమతానుబంధం, అసూయ, ఈర్ష్యా , ద్వేషం, సంయోగం, వియోగం, దీనత్వం ... ఇలా మానవ జీవితంలోని అనేక కోణాలను భరద్వాజ గారు తమ రచనలలో స్పృశించారు.

కథ కాల్పనికమైనా, వాస్తవమైనా అందులో జీవం వుండాలి. రావూరి గారు తనదైనా ప్రత్యేక శైలిలో అద్భుతమైనా కథా సాహిత్యాన్ని సృజించారు. కుమారా సంభవం, అన్యదా శరణం నాస్తి, భానుమతి, దీక్షిత దుహిత, నోణకజాయ వంటి కథలు యువ కథకులకు మార్గదర్శకాలుగా నిలుస్తాయి. అట్లేతమనోమా...., నాకు దేవుని చూడాలని వుంది, ఆహుతి, నువ్వేం చేస్తున్నావ్, పేద నిజం, ఈసారికిలా పోనీండి వంటి కథలు కలకాలం నిలిచిపోయే కథలు. విచిత్రమైన మానవ భావోద్వేగాలే ప్రధానాంశాలుగా కథలు వ్రాసే భరద్వాజ గారి శైలి సరళమైనది. పాత్ర చిత్రీకరణలో, ఒక సన్నివేశాన్ని పరిచయం చేయడంలో భరద్వాజ గారికి వున్న ఒడుపు అద్భుతమైనది.

భరద్వాజగారు సమాజాన్ని వదిలి రచనలు చేయలేదు. సమాజంలోని అట్టడుగున వున్న వారు, పడిలేవలేని వారు ఆయన రచనల్లోని పాత్రలు. జీవితంలో ఆయన అనుభవించిన దారిద్ర్యం, నిరుద్యోగం, అవమానం తన రచనలకు ముడిసరుకులుగా ఉపయోగపడ్డాయి. జీవనయానంలో తారసపడ్డ భిన్న వ్యక్తులు, విభిన్న మనస్తత్వాలు, ఆయా సంఘటనలు ద్వారా భరద్వాజ గారు ఎంతో నేర్చుకున్నారు. " నీ అక్షరాలు నీ చుట్టూ వున్నా వారి బాధామయ గాథలను చిత్రించకపోతే,


Livingston Pediatrics

*You are our top priority!*

American Academy of Pediatrics

About Us . . . We handle the health care needs of infants, children and adolescents. Prenatal counseling is also available.

We will do our best to see that your child's health needs are served appropriately and quickly. Our practice has an experienced staff available to answer your questions.

Full modern office with electronic medical records.



**Dr. Ramalakshmi Yeramilli, MD**
Member of the AAP,
Board Certified in Pediatrics
Robert Wood Johnson University Hospital
St. Peters University Hospital, New Brunswick

**New Patients Welcome!**

We handle the health care needs of infants, children and adolescents.

**732-246-7171**
345 Livingston Ave.
New Brunswick, NJ 08901
Fax: 732-246-8974
Habla español, Hindi, Telugu

Office hours:
Monday - Saturday
Evening appts. available
By appointment only

Accepting Most Insurances

www.livingstonpediatrics.com

అగ్నులను విరజిమ్మకపోతే, నీవిక నిశ్చింతగా కాలాన్ని ముడిచేయవచ్చు. చీకటిని తిడుతూ ఎంతకాలం కూర్చుంటావు. నీవే భగ్గుమని మండి చీకటిని కాల్చేయరాదా?" అని రావూరి గారు ఉద్బోధిస్తారు.

మనుష్యుల ఆంతర్యాలను అవలోకించి, సాగించిన ఆయన సృజనాత్మక రచనలలో వాస్తవికత, జీవనం ఈ రెండు మనకు స్పష్టంగా కనిపిస్తాయి. ఆకలి, అవిద్య, అవమానం, అన్యాయం, అక్రమం, అధర్మం, నిరుద్యోగం లాంటవి పుష్కలంగా అనుభవించిన భరద్వాజ గారు ఇవిలేని సమాజం కావాలని కాంక్షించారు.భరద్వాజ గారి రచనల్లో వాస్తవికత వుంది. జీవముంది. జీవితముంది. భరద్వాజ గారిలో ఒక సామ్యవాది, ఒక సంస్కరణవాది, ఒక విప్లవవాది, ఒక మానవతావాది మనకు కనిపిస్తారు. భరద్వాజ గారి దృష్టిలో మనిషి బ్రతకటానికి, జీవించడానికి చాలా తేడా వుంది. మనిషి కళాత్మకంగా జీవించడానికి అవసరమైన సాహిత్యాన్ని ఆయన మనకందించారు. " నా ఆత్మలో ఉండే ఒక అభిప్రాయాన్ని పంచుకోవడానికి నీకెవరూ లేకపోవడం ఓ పెద్ద దరిద్రం. ఇది ఆర్థిక దరిద్రం కంటే ఘోరమైనది. తమను ప్రేమించే వాళ్ళు లేకపోవడమే అన్నిటి కన్నా గొప్ప దరిద్రం" – అంటారాయన.

85 ఏళ్ళ వయస్సులో కూడా దేవుని ఆశీర్వాదంతో, ఆయురారోగ్యాలతో సజీవమైన తెలుగు భాషలో రచనా వ్యాసంగాన్ని కొనసాగిస్తున్న భరద్వాజ గారు – " నా ఆఖరి శ్వాస విడిచేంత వరకు రాస్తూనే ఉంటాను. ఒక ప్రత్యేకమైన విష.యం పై ఎవ్వరూ రాయలేనంత బాగా నేను మాత్రమే రాయగలిగిన నాడు మాత్రమే రచయితననిపించుకుంటా"నని అంటారు. అట్టడుగు వర్గాల జీవన చిత్రాలకు సాహిత్య హోదా కలిగించిన అక్షర యాత్రికునికి, స్త్రీ - శ్రామిక పక్షపాతికి, సామాన్య ప్రజా జీవితంలోని వాస్తవిక వ్యథలను చిత్రించిన మహానుభావునికి, సాహిత్య సృజనే శ్వాసగా భావించే సాహితీ తపస్వికి జ్ఞానపీఠ్ అవార్డ్ వరించడం తెలుగు జాతి యావత్తు గర్వింతదగ్గ విషయం.

"అయ్యా ... ఈ చుట్టు పక్కల పది గ్రామాల్లోకెల్లా ధనవంతులు మీరు. అపర దానకర్ణులని, చేతికి ఎముక లేకుండా దానధర్మాలు చేస్తారని చాలా మంది చెప్పారు. అందువల్ల ఆశతో చాలాదూరం నుంచి వచ్చాను. ఏదైనా సాయం చేసి పుణ్యం కట్టుకోండి" ఓ పేద వాడు తమ వూ ళ్ళోని కోటీశ్వరుడు తో మొరపెట్టుకున్నాడు. "నేను అలా దాన ధర్మాలు చేసే వాణ్ణయితే ఇంత ధనం ఉండేదా ? మీరు పోయి అవన్నీ వట్టి అబద్ధాలని అందరితో ప్రచారం చెయ్యండి. చాలామంది మీ వంటి వారికి ఉపయోగం". మర్యాద గా చెప్పాడా ధనవంతుడు.

CITIAIR TRAVEL
888.248.4697
Lowest Airfare Challenge
CITIAIR
Cheap Airfares to India
All Airlines
British Airways,Qatar,
Etihad, Emirates, Air India,
Gulf, Luftansa, and more

## అది అంతే ! ఇది ఇంతే !

జొన్నలగడ్డ శ్యామల , హైదరాబాద్ (ఇండియా)

రఘునాథ్ తనకోసం వచ్చిన శ్రీకాంత్ తో ముందు హాల్లో మాట్లాడుతున్నాడు. అంతలో అక్కడికి పాప వచ్చి రఘునాథ్ ఒళ్ళో కూచుంది. “మా పాప” శ్రీకాంత్ కి చెప్పాడు రఘునాథ్. “రా పాప ఇలా రా” అని ముద్దు చేసాడు శ్రీకాంత్. “అంకుల్ పిలుస్తున్నారు వెళ్ళమ్మా” అంటూ పిల్లను వడి నుంచి దింపాడు రఘునాథ్. పాప శ్రీకాంత్ దగ్గరకు వెళ్ళింది.

“నీ పేరేంటమ్మా?“ అడిగాడు శ్రీకాంత్. పాప “కావ్య” అని బదులిచ్చి “అబ్బో! అంకుల్ కి ఎంత పెద్ద మీసాలో” ఆశ్చర్య పోయింది. పాప మాటలకు శ్రీకాంత్ పెద్దగా నవ్వాడు. వెంటనే పాప “అంకుల్, అంకుల్ మరేమో మీ నోట్లో బోలెడన్ని క్రిములున్నాయ్” కళ్ళు తిప్పుతూ అంది కావ్య. శ్రీకాంత్ నవ్వు ఠకీ మని ఆగి పోయింది. రఘునాథ్ కు కోపం వచ్చి “నోర్ముయ్, పిచ్చి మాటలు మాట్లాడొద్దని చెప్పలా. ముందవతలకు పో” అంటూ కసిరాడు. “పిల్లలకేం తెలుసు, వూరుకోండి” అన్నాడు శ్రీకాంత్. కావ్య గటగటా శ్రీకాంత్ దగ్గర్నుంచి లేచి ఏడుస్తూ మమ్మీ దగ్గరకు వెళ్ళింది.

“ఏంటమ్మా,ఎందుకేడుస్తున్నావ్?” అనునయిస్తూ అడిగింది మైథిలి. “మరేమో నిన్న టి.వి.లో పాప డాక్టర్ లాగా యాక్ట్ చేస్తూ వాళ్ళ డాడీ తో ‘ నీ నోట్లో బోలెడన్ని క్రిములున్నాయ్ ‘అంది కదా! అప్పుడు వాళ్ళ డాడీ ‘నీక్కనిపిస్తున్నాయ్యా‘ అంటాడు. అంకుల్ తో నేనూ అలాగే అంటే నాన్న కోప్పడ్డారు” ఏడుస్తూనే చెప్పింది. “వూరుకోమ్మా, కొత్త అంకుల్ తో అలాటివన్నీ అనకూడదమ్మా“ ఓదార్చింది మైథిలి.

ఉదయాన కావ్య, తేజ హైప్లాన్ తాగుతున్నారు.“ అయామ్ ఎ హై ప్లాన్ బాయ్” కప్పున్న చేతిని ముందుకు చాచి స్టైలుగా అన్నాడు తేజ. వెంటనే కావ్య తేజను భుజం తో నెట్టి తను ముందరకొచ్చి “అయామ్ ఎ హై ప్లాన్ గర్ల్“ అంది. అలా కావ్య తేజను భుజంతో నెట్టడంతో ఇద్దరి కప్పుల్లోని హై ప్లాన్ కొంత నేల మీద వొలికింది. అప్పుడే అక్కడికి వచ్చిన మైథిలి మండిపడింది. వెధ వ్వేషాలు వేయొద్దని ఎన్నిసార్లు చెప్పాను. హై ప్లాన్ తాగినా, ఏ ప్లాన్ తాగినా మీరు మాత్రం ఈసురోమంటూనే వుంటారు. అయ్య పోలిక, ఎక్కడికి పోతుంది” చిరాకు పడ్డది మైథిలి.

ఊరునుంచి రఘునాథ్ తల్లీ,తండ్రీ, చెల్లెలు, తమ్ముడు వచ్చారు. “మైథిలీ మంచి స్ట్రాంగ్ టీ పెట్టివ్వు. టీ మాత్రం అందర్నీ మెప్పించేలా వుండాలి” పురమాయించాడు రఘునాథ్. టీవీ లో యాడ్ చూసి రఘునాథ్ తెచ్చిన లేటెస్ట్ టీ ప్యాక్ మైథిలి కి గుర్తొచ్చింది. వెంటనే అది ఓపెన్ చేసి చకచకా టీ తయారు చేసి అందరికీ ఇచ్చింది. వాళ్ళు అది తాగుతూనే మొహం అదోలా పెట్టి “ఇదేం టీ” అన్నారు. “సెవెన్ షిప్స్” చెప్పింది మైథిలి. ఏం సెవెన్ సిప్సో, తాగుతుంటే ఏదోలా వుంది. మాకు ఝూమ్ ఝూమ్ టీయే అలవాటు, ఆడపడచు అసంతృప్తిగా అంది. “అరె” అని నొచ్చుకుని “ఏమండీ వీధి చివర షాపు కెళ్ళి ఝూమ్ ఝూమ్ టీ ప్యాకెట్ పట్టుకురండి, అదే చేసిస్తాను” లోపల విసుక్కుంటూనే భర్తకు చెప్పింది మైథిలి. రఘునాథ్ వెంటనే చెప్పుల్లో కాళ్ళు దూర్చాడు.

టీవీ చూస్తోంది మైథిలి. యాడ్స్ మొదలయ్యాయి. ఒకామె తల నొప్పితో బాధపడుతూ పడుకొని వుంటుంది. భర్త వచ్చి ఆమెను ఒడిలో పడుకోపెట్టుకుని అమృతాంజన్ అందుకుని మృదువుగా కణతలకు రాస్తువుంటాడు. అతడి కళ్ళలో ఆప్యాయత, అనురాగం. ఎంత చక్కటి సీన్ అనుకుంది మైథిలి. ఆ మర్నాడు మైదిలికి నిజంగానే తలనొప్పి మొదలైంది. ఒక కప్పు కాఫీ తాగినా తలనొప్పి తగ్గలేదు. మంచంమీద వాలిపోయింది. అంతలో రఘునాథ్ వచ్చాడు. “ఏంటీ మమ్మీ పడుకుంది?” కావ్యను అడిగాడు. “మమ్మీకి తలనొప్పట” చెప్పింది. “మీ మమ్మీకి ఎప్పుడూ ఏదో ఒక నొప్పే. అంతా బాగుండి ఏడ్చింది ఎప్పుడు? ఖర్మ” అంటూ విసుక్కున్నాడు. మైథిలికి నిన్న తను చూసిన యాడ్ గుర్తుకొచ్చింది. పోలికేది? మరి రఘునాథ్ కి తనంటే ప్రేమ లేదనుకోవాలా? అన్న ఆలోచన రావడంతో మైథిలికి తలనొప్పి మరింత ఎక్కువైంది.

ఆరోజు రఘునాథ్ ఇంటికొస్తూనే హాచ్ హాచ్ మని తుమ్మటం మొదలు పెట్టాడు. పైగా “నీవల్లే” అంటూ మైథిలి మీద విరుచుకుపడ్డాడు. “బాగుంది నావల్లే అని మీరంటే, మీవల్లే అని నేనంటాను. జలుబు అసలు మీ వంశంలోనే వుంది. మామగారు

# RDS Service Center

**1189 Englishtown Rd, Old Bridge, NJ 08857.**

Complete car care or repair, Foreign and domestic cars.

www.Andhragarage.com, PH: (732) 723-0095





**Summer car care $49.95***

Lube oil; filter change, top off fluids
Inspect hoses and belts.
Inspect battery
Tire rotation, check tread depth,
Tire pressure, Check brakes.

**Oil Change with Filter**
Includes up to 5 quarts of oil.
Free 14 point safety check.
**ONLY $19.95**

**Brake Special**

2 Wheel front or rear brakes
Only $129.95*

***Most 2 wheel drive cars, 4 Wheel and hub type rotors, Ceramic pads, Resurface rotors extra.**


కూడా సంవత్సరం పొడుగు నా జలుబుతో వుండటం నాకు తెలీదనుకోకండి" అంటూ దులిపేసింది మైధిలి. అక్కడికి మీ వంశం లో లేనట్టు, మీ అమ్మకు "ఇస్నో ఫీలియా" వున్న సంగతి నాకు తెలీదనుకోకు" తిప్పికొట్టాడు రఘునాథ్. ఆ తర్వాత ఎడమొహం, పెడ మొహం. అదే సాయంత్రం టీవీ లో జలుబుతో బాధపడే భర్త "నీవల్లే" అని భార్యతో అనడం, ఆమె అతడికి విక్స్ రాసి ఉపశమనం కలిగించడం, చివరగా జలుబు పోవడం కూడా ఆమె వల్లే అని చెప్పడం చూసిన మైధిలి, రఘునాథ్ లు సిగ్గుపడ్డారు.

కావ్య, తేజ ఆటలకని వెళ్ళి మట్టి,బురద అంటించుకు వచ్చారు. చక్కగా స్నానం చేయించి, ముస్తాబు చేసిన పిల్లలు, మట్టి కొట్టుకు రావడం చూసి మైధిలికి మండిపోయింది. "మురికి ఆటలు ఆడోద్దని చెప్పానా" అరుస్తూ ఇద్దర్నీ ఎడా పెడా బాదేసింది. ఏడుపు మొదలెట్టి కాళ్ళు, చేతులు కడుక్కుని డ్రెస్ మార్చుకున్నారు పిల్లలు. ఆ తర్వాత కావ్య, తేజతో "టీవీ లో మమ్మీలే మంచి వాళ్లురా పిల్లలు ఆటల్లో బురద అంటించుకు వస్తే వాళ్ళ మమ్మీ ఏమి అనకుండా పాడుకుంటూ బట్టలు వుతికేస్తుంది. ఇంకో మమ్మీ డెటాల్ సబ్బుతో పిల్లలకు స్నానం చేయించి ముద్దు చేస్తుంది. మన మమ్మీ వుంది, తిట్టి, కొట్టి ఏడిపించడానికి' అనటం విన్న మైధిలి నిర్ఘాంత పోయింది.

**అది అంతే ! ఇది ఇంతే !**







# లిటిల్‌సైంటిస్టు

శ్రీనివాస ఫణి కుమార్ డొక్కా, Atlanta (GA)

"నాన్నా, నెక్స్టువీక్‌నించీ సైన్సులాబ్ మొదలు పెడతారు, నాకో కోటు కొను అర్జెంటుగా." గబుక్కున వెనక్కి తిరిగి చూసాను. పైన ఎవరూ కనబడలేదు. కిందకి చూసాను. భూమికి జానెడు లేదు, దీనికప్పుడే సైన్సులాబులూ, స్కైలాబులూ ఎందుకు? దానికోసం మళ్ళీ కోట్లూ, కొమ్మచ్చులూనా? దోచేస్తున్నారు దొంగ పీనుగులు. చెప్పి చచ్చేదేవీ లేదు గానీ, ఈ హంగులకేం తక్కువలేదు. అసలు వీళ్ళ సైన్సు టీచర్ని చూడడానికి నిజంగానే రెండు కళ్ళూ చాలవు. ఇంకో రెండు కళ్ళు అప్పు తెచ్చుకుంటేనే గానీ ఆ "అప్పూ" ని సాంతం చూడలేము. ఆ గుమ్మం నించి ఈ గుమ్మందాకా వుంటుంది పాపం. ఆవిడే చెట్టయ్యి వుంటే రెండిళ్ళకి సరిపడా చెక్క అన్న మాట. "ఏవిటీ మాట్లాడవు?" అన్నట్టు చూసింది నా కూతురు. "సరే, వీకెండు కొందాంలే, అమ్మ బయల్దేరుతోంది, పదా స్కూలుకి" అని పంపించేసాను. వచ్చి ఆఫీసు రూమ్‌లో కూర్చున్నాను, ఆట్టే పని లేదు. వచ్చేవారం కొత్త ప్రాజెక్టు మొదలు. అప్పటిదాకా వర్కింగ్ ఫ్రం హోమ్. వేలెడం త లేరు, వీళ్ళకి సైన్సు లాబులా? మేము ఇంటరుమీడియెట్‌లో మొట్టమొదటిసారి చూసాం, అసలు లాబ్ అంటే ఏవిటో. అప్పటి వరకూ సైన్సు పాఠమైనా, తెలుగు పాఠమైనా ఒకటే పట్టు. వేదంలాగ విని, వల్లించడవే, శ్రుతి అన్నమాట. ఉత్సాహం కాస్త ఎక్కువై, పూనుకుని మొదలెట్టిన ప్రతీ ప్రయోగమూ ఓ ప్రహసనంలా తయారయ్యేది.

జీవితంలో మొట్టమొదటి సారి మూడో క్లాసులో నో,నాలుగులోనో చేసాం సైన్సు ప్రయోగం. 'ఒక గాజు బీకరు తీసుకొనుము. నీళ్ళతో నింపుము. ఒక పుల్లకు పైన వొకటీ, మధ్యన వొకటీ, కిందన ఒకటీ చిక్కుడు గింజలు కట్టుము. మధ్య గింజ సగము మునుగునట్లుగా పుల్ల బీకరునందుంచుము. రెండ్రోజుల తరవాత చూడుము. పైగింజ ఎండి చఛ్చును. లోపలి గింజ ఉబ్బి చఛ్చును. మధ్యది మాత్రము మొలకెత్తును. నీ గమనికలు, తీసుకోవలసిన జాగ్రత్తలు వివరింపుము' అని వుండేది. "గాజు బీకరుకు బదులు ప్లాస్టిక్‌చెంబు వాడవచ్చును. పుల్లకోసము కొండ చీపురు వాడునప్పుడు అమ్మకు తెలియకుండా జాగ్రత్త పడవలెను. మిఠాయి పొట్లమునకు ఉన్న దారముతో సరిపెట్టుకొనవలెను. అమ్మ డబ్బాలో వున్న ట్వైను దారము తీయరాదు. లేనిచో ప్రమాదము" అని రాసాను. అది చూసి మా సైన్సు మేష్టారు ఒకటే నవ్వు. అన్నట్టు రెండో క్లాసులోనే ఒక చిన్న పరిశోధన చేసాను గానీ కారణాంతరాల వల్ల అది సగంలోనే ఆగిపోయిందికాబట్టి లెక్కలోకి రాదు.

"ఒక బంగాళా దుంప ఉడికించి, సగం పెరట్లో పెట్టుము, సగం ఫ్రిజ్జిలో పెట్టుము. రెండు రోజుల తరవాత చూసినచో బైట వున్న ముక్క బూజు పట్టును, దానిని ఫంగస్‌అందురు. ఫ్రిజ్జులో ఉన్నది బాగుండును, వేయించుకు తిన్నచో ఇంకా బాగుండును" అని వుండేది. బంగాళ దుంప అంటే ఉడికించాను గానీ, ఫ్రిజ్జు ఎక్కడనించి తేనూ? అక్కడికీ అమ్మనడిగాను, "అమ్మా, ఫ్రిజ్జు కొనుక్కుందావే, లేకపోతే స్కూలుకి రావద్దన్నారే" అని. "ఇంతోటి బోడి చదువుకీ ఫ్రిజ్జులూ, విమానాలూ కొనలేంగానీ, నా మాట విని శుబ్భరంగా చదువు మానేసి, అంట్లుతోమడం నేర్చుకో, పని కొస్తుంది" అంది అమ్మ నవ్వుతూ. నేను అబద్ధవాడానని అమ్మకెలా తెలిసిపోయిందో? అక్కడికీ బాగానే చెప్పాను, మొహం జాలిగా పెట్టి. నాక్కోపవొచ్చి మొత్తం బంగాళదుంప బైట పారేసాను. సాయంత్రం మామ్మ చెప్పింది "పోనీ సగం ముక్క తెచ్చి మన కుండలో పెట్టుకో, అదీ చల్లగానే ఉంటుంది, ఫ్రిజ్జంటే బోలెడు ఖరీదు" అని. నిజమే, అప్పట్లో మావూరు మొత్తం మీద డాక్టరు వర్మ గారింట్లోనే వుండేది ఫ్రిజ్జు మరి. సరే, అలా ఆగిపోయిందా బంగాళ దుంప పరిశోధన, కాబట్టి చిక్కుడు ప్రయోగమే మా మొదటిది.

తరువాత శాస్త్రీయ నామాలతో, బోలెడంత హడావిడి చేసాను. ఓసారి, భాస్కర్రావు కొట్టోకెళ్ళి, "ఓ రూపాయి సోడియం క్లోరైడు ఇయ్యి, అమ్మ తెమ్మంది" అంటే వాడు తెల్ల మొహం వేసి "అదేటండీ?" అన్నాడు. అప్పుడు ప్రపంచాన్ని జయించిన అలెగ్జాండర్‌లా ఫోజు పెట్టి, "సోడియం క్లోరైడు అంటే ఇదీ" అన్నాను ఉప్పు బస్తా చూపించి. అదే వూపులో ఇంటికొచ్చి, మామ్మ దగ్గరికెళ్ళి "మామ్మా, నీక్కొంచెం హెచ్‌టూవో కావాలా?" అని అడిగాను. "వద్దురా, ఆట్టే దాహం లేదు" అంది మామ్మ. నాకు గుండె ఆగినంత పనైంది. "మామ్మా, హెచ్‌టూవో అంటే..నీ కెలా

తెలుసే.." అన్నాను నీళ్ళు నవులుతూ. "అన్న చెప్పాడురా, వాడు నాకు చక్కగా పాఠాలు అప్ప చెబుతాడు కదా, అప్పుడు చెప్పాడు".. వెంటనే వెళ్ళి అన్న జామెట్రీ బాక్సు కనపడకుండా దాచేయాలనిపించేది. కానీ, జామెట్రీ బాక్సు లేకపోతే వాడి హోంవర్కు అవదు, అది పూర్తైతేనే గానీ నా హోంవర్కు అవదు. అందుకే వదిలేసేవాడిని.

ఆరో తరగతిలో గోనో మీటరో, గోదారి మీటరో ఏదో ప్రయోగం ఉండేది. జామెట్రీ బాక్సులోని "డి" తీసుకుని, దానికి రెండు స్ట్రాలు అతికించి, భవనం ఎత్తు కొలవమని. సరే, గడియార స్థంభం ఎత్తు కొలుద్దాం కదా అని, దాని ముందు నిలబడి స్ట్రా గొట్టం లోంచి చూస్తూ, పక్కకి నడుస్తూ వెళ్ళి నాగేస్రావు కూల్డ్రింకు బండిని గుద్దేసాను. వాడి రంగు సీసా ఒకటి పడి పగిలిపోయింది. ఆరోజునించీ వాడికి నేనంటే కోపం. అందరిలాగే నేనూ కప్పుస్క్రీముకి పావలా ఇస్తానా, అయినా వాడు నాకప్పెప్పుడూ పూర్తిగా నింపేవాడు కాదు.

తరవాత థర్మా మీటరు తయారు చేసే ప్రయోగం. ఈసారి ఎల్లాగైనా చేసి తీరాలని పట్టుదలతో అందరినీ అడిగాను "మీ దగ్గర పాదరసం వుందా?" అని. అందరూ నాకేసి వింతగా చూసి "అదే తగ్గిపోతుందిలే, రెండు రోజుల్లో" అనుకున్నారు. చివరికి మా మేస్టారే సలహా ఇచ్చారు "ఒరేయ్ సేట్ల దగ్గర సున్నితపు త్రాసులూ, పాదరసం గట్రా ఉంటాయి అని". మా క్లాసులో ఇద్దరు సేట్ల పిల్లలుండేవారు. భరత్‌లాల్, భేరూ లాల్‌అని. వాళ్ళని అడిగాను, "ఒరేయ్,రేపు కొంచెం పాదరసం పట్రండర్రా, థర్మా మీటరు చేసుకుందాం" అని. మర్నాడు భరత్‌లాల్‌వచ్చి చెప్పాడు "మానాన్న నీతో మాట్లాడద్దన్నాడు" అని. భేరూలాల్‌గాడు అప్పటికే మానేసాడు. తరవాత అయస్కాంత రేఖలు గీసే ప్రయోగం భలే వుండేది. కాయితంపైన ఇనప రజను పోసి, కింద అయస్కాంతం పెట్టడం ఒకటీ, దిక్సూచి పెట్టి రేఖలు గీయటం ఒకటీ. అంతా గీసాకా చూస్తే, పేద్ద బొద్దింక లా వచ్చేది ఆ బొమ్మ. దిక్సూచీ, అయస్కాంతవూ ఒకే జేబులో వేసుకుని తిరిగేవాళ్ళం. దాంతో ఆ దిక్సూచి ఉత్తర దక్షిణాలకి బదులు తూర్పూ, పడమరా చూపించేది.

అయితే, ఓసారి అన్నయ్యకీ వాడి ఫ్రెండు కీ సైన్సు ఫేర్‌లో మొదటి బహుమతి వచ్చింది. వాళ్ళు విరిగిపోయిన ట్యూబు లైటూ, బ్లేడూ, వైర్లూ వాడి, ఏదో చేసారు. అప్పటినించీ నాకు ఇంట్లో పోరెక్కువైపోయింది. "వెధవా, అన్న చూడు ఎంత చక్కగా చేశాడో. నువ్వూ ఉన్నావు, ఎందుకూ, తిండి దండగ" అని. నాక్కోపం వచ్చి మా క్లాసుమేటు చలపతి గాడికి చెప్పేసాను, "ఒరేయ్ వచ్చేసారి ఏదైనా చేద్దాం" అని. వాళ్ళ నాన్న పెద్ద సైంటిస్టు మరి. సరే, చివరికి వాడే కనిపెట్టాడు. యంత్రశక్తిని విద్యుచ్ఛక్తిగా మార్చే ప్రయోగం. స్టాండు వేసిన సైకిలెక్కి గెట్టిగా తొక్కడం నా పని. దానికి వైర్లూ గట్రా తగిలించి, నానా హంగామా చేసి, చివరికి బల్బులు వెలిగించడం వాడిపని. నాకు తెలియదు కాబట్టి, సైన్సుఫేర్లో వాడే అందరికీ అర్థమయ్యేట్టు చెప్పేసాడు. "నిన్నెవరేనా ప్రశ్నలడిగితే, కష్టపడుతూ, ఆయాసపడుతూ సైకిల్ తొక్కుతున్నట్టు మొహం పెట్టు, అప్పుడు ఆ ప్రశ్నలకి కూడా నేనే సమాధానం చెప్పేస్తాను" అని చిట్కా కూడా చెప్పాడు. సరే అయేడాది మాకొచ్చింది బహుమతి. ఇంట్లో అందరికీ గుండె ఆగినంత పనయ్యింది. నేనేదో దారిలో పడిపోతున్నానని నాన్న బోల్డు సంబర పడిపోయారు. కానీ వాళ్ళకేంతెలుసూ, ఆ ప్రయోగం వల్ల నాకొచ్చిందల్లా సైకిలు తొక్కడమేనని!అలా చేసిన పరిశోధనలూ, అల్లర్లూ ఆనాటితోనే సరి. ఇప్పుడు ఏదో "మూడు పాకేజిలూ, ఆరు ప్రోగ్రాములూ నేర్చేసు కుని, అటు దిటూ, ఇటు దటూ తిరగరాసేసి, ఘన, పనస, జట లాంటి వేద ప్రక్రియలన్నీ కంప్యూటర్‌రంగంలో ప్రయోగించి, నోరు పెట్టుకుని బతికేస్తున్నాను, ఏదో, నలుగురితోటీ నారాయణా.

నాలో నూ ఓ లిటిల్‌సైంటిస్టు ఉన్నాడు. కానీ వాడిప్పుడు ఆలోచించడం మానేసి, మూడంకేసి, ముసుగు తన్ని నిద్దరోతున్నాడు చాలా ఏళ్ళుగా. వాడికీ ఓ కోటు కొంటాను, అది చూసైనా లేస్తాడేమో..

---

"ఆ..... ఏవోయ్ వెంకట్రావ్! రాత్రి ఎనిమిదైంది. అసలే కొత్తగా పెళ్ళైనవాడివి. ఇంటికి వెళ్ళాలనిపించడంలేదా ఏమిటి ? ఇంకా పని చేస్తూనే ఉన్నావు?" మెచ్చుకోలుగా అన్నాడు ఆఫీసరు. "ఏం లేదు సార్. మా ఆవిడ కూడా ఉద్యోగం చేస్తుంది. ముందుగా ఎవరైతే ఇంటికి చేరు తారో వాళ్ళు వంట చేయాలి" రహస్యం చెప్పాడు వెంకట్రావు. "వార్నీ " అంటూ ఆశ్చర్యంతో నోరు వెళ్ళబెట్టాడు ఆ ఆఫీసరు.


ASLC
ALL STATE LENDERS CORP
LICENSED CORRESPONDENT MORTGAGE LENDER - FL, NJ DOBI
$0* CLOSING COST REFINANCE
*For qualified borrowers only.
ALL STATE LENDERS CORP.
LICENSED CORRESPONDENT MORTGAGE LENDER - FL, NJ DOBI
2088 US Hwy 130,
Monmouth Jct., NJ 08852
Ph.: 732-951-0333 Fax. 732-951-0311
www.MeriMortgage.com

**Telugu Fine Arts Society (TFAS)**
**c/o Uppala Anantha Sudhakar**
**193 Linda LN, EDISON, NJ 08820**

PRSRT STD
US Postage PAID
Permit #6
New Brunswick, NJ

**Return Service Requested**

**************************************************************************************


# *Shanthi Travel, Inc.*

194 Diamond Bridge Ave., Hawthorne, New Jersey 07506
Ph. 973-423-4444; FAX: 973-423-4459
Shanthitravel_99@yahoo.com

SATYAM SRIKONDA, PRESIDENT

Authorized ticket agent for all major airlines to
India, Europe, Asia and anywhere worldwide.

Full Service cruise, tours & travel service office -
part of American Express Travel Network of
1700 travel offices worldwide offering personalized attention.

Professional planning from beginning to end.
FEE-FREE AMERICAN EXPRESS TRAVELLERS CHECKS.
Comes with free passport and credit card replacement assistance.

Ask us about additional benefits and special prices available
for booking tours and cruises for American Express cardholders.
Experiences travel counselors to plan, assist and help
for group travel for families, reunions, and Continuing Education programs.
Hours:
Monday – Friday: 10 AM – 5 PM
Saturday: 10 AM – 12 Noon
For Emergencies Please Call:
973-423-4444 any time